ప్రజాశక్తి
బుధవారం 23 ఆగస్టు 2023 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

# క్లీన్‌గా కాల్వలు

## దాదాపు రూ.70 లక్షలతో యాక్షన్ ప్లాన్

**ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి**

చెత్తా చెదారాలతో నిండిపోయి దుర్గంధాలకు నిలయాలుగా మారిన కాలువల పరిశ్రుభత నిమిత్తం విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చేపట్టిన కార్యక్రమం సత్ఫలితాలనిస్తోంది. నగర వాసులకు మురుగు కంపును వెదజల్లే కాలువలు ప్రస్తుతం క్లీన్‌గా దర్శన మిస్తున్నాయి. ఒక పక్క చెత్తను తొలగించడం, మరో పక్క చెత్త పడవేయకుండా నివారణ చర్యలు ఏక కాలంలో చేపట్టడంతో కాలువలు స్వచ్ఛతను సంతరించు కుంటున్నాయి. విజయవడ నగరం గుండా ప్రయాణించే వాటిల్లో బందరు, ఏలూరు, రైవస్ కాల్వలు ప్రధానమైనవి. ఉమ్మడి కృష్ణా జిల్లాకు సాగు నీటితో పాటు తాగు నీటికి కూడా ఇవి ప్రధాన వనరులు.

**గతంలో మురికి కూపాలుగా**

వీటి క్లీనింగ్‌కు సంబంధించి సరైన ప్రణాళికలు లేకపోవడంతో గత కొన్ని ఏళ్లుగా ఇవి మురుగు కూపాలుగా మారిపోయాయి. పూడికలు తీస్తున్నా యధాతదంగా చెత్తా చెదారంతో నిండిపోయేవి. దీంతో నీటి ప్రవాహం తగ్గిపోవడంతో పాటు దోమలకు నిలయాలుగా మారిపోయేవి. ఈ నేపథ్యంలో వీటిని చెత్తరహిత కాలువలు (గార్బేజి ఫ్రీ కెనాల్స్)గా చేయాలని యాక్షన్ ప్లాన్‌ను రూపొందించారు. దాదాపు రూ. 70లక్షలతో స్వచ్ఛ కాలువల కార్యాచరణ ప్రణాళికను అమలు చేసేందుకు శ్రీకారం చుట్టారు. విఎంసి పరిధిలోని ఇంజనీరింగ్, ఉద్యానవన విభాగంతో పాటు ప్రజారోగ్య వింగ్‌కు ఈ బాధ్యతలను అప్పగించారు. సుమారు 900 మంది పారిశుధ్య కార్మికులను రంగంలోకి దింపారు. మూడు కాల్వల నుంచి 45 రోజుల్లో 6వేల టన్నులకుపైగా చెత్తను కాల్వల నుంచి తీసారు. బందరు కాల్వ నుంచి 1200 టన్నులు, రైవస్ కాల్వ నుంచి 1500 టన్నులు, ఏలూరు కాల్వ నుంచి 2300 టన్నులు చెత్త ఏరి వేత చేపట్టినట్లు అధికారులు చెబుతున్నారు.

**వినూత్న ప్రచారాలు**

తొలుత గృహ వ్యర్థాలు, కాల్వల్లోకి డ్రైనేజీ చేరకుండా నిలుపుదల చేశారు. నగర వ్యాప్తంగా ఇలా కాల్వల్లో కలిసే 72 ఓపెన్ డ్రైనేజీ పాయింట్లను గుర్తించారు. అనంతరం కాల్వల్లోకి డ్రైనేజీ నీటిని విడుదల చేయడాన్ని నిలిపివేశారు. కాలువలను శుభ్రం చేయడంలో భాగంగా, చెత్తను తొలగించడం ద్వారా నీటి ప్రవాహానికి అంతరాయం లేకుండా చేయడంపై దృష్టి సారించారు. అందులో భాగంగా నగర పరిధిలోని కాలువలపై ఉన్న మొత్తం 51 వంతెనలపై నుంచి చెత్త వేయకుండా నిరోధించడానికి 10 అడుగుల ఎత్తులో మెష్‌లను అమర్చారు. అంతేకాకుండా ఆదేశాలను ఉల్లంఘించిన వారికి అక్కడే జరిమానాలు విధించాలనే కఠిన చర్యలు చేపట్టారు. దీంతోపాటు ఎవరూ కాలువల్లో చెత్త వేయకుండా వంతెనల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అన్ని సిసిటివి కెమెరాలు ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసి పర్యవేక్షణ చేపట్టారు. అంతేకాకుండా ప్రతి వంతెన వద్ద మైకులు ఏర్పాటు చేసి చెత్త వేయకూడదని, ఒక వేళా వేస్తే శిక్షార్హులవుతారని ప్రకటించారు. ప్రకటనలతో కూడిన బ్యానర్లు కూడా ఏర్పాటు చేశారు. వీటితో పాటుగా చెత్త కోసం ట్విన్ బిన్స్ ఏర్పాటు చేశారు. ఇప్పటికీ ఈ ప్రచార కార్యక్రమాలు

కొనసాగుతున్నాయి. దీంతో వంతెనల పై నుంచి కాల్వల్లో చెత్త పారబోయడం తగ్గింది.

# పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు

## ఆరోగ్య శ్రీ ట్రస్ట్ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ సుమన్‌కు కలెక్టర్ సూచన

**ప్రజాశక్తి - విజయవాడ :** వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా కో-ఆర్డినేటర్‌గా నియమిత్తులైన డా. జె. సుమాన్ మంగళవారం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపుర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల పున:వ్యవస్థీ కరణకు పూర్వం ఉన్న కృష్ణాజిల్లా కో-ఆర్డినేటర్‌కు పున:విభాజన అనంతరం ఏర్పడిన ఎన్‌టిఆర్ జిల్లా భాధ్యతను అప్పగించినట్లు చెప్పారు. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కృష్ణా ఎన్‌టిఆర్ జిల్లాలకు విడివిడిగా కో-ఆర్డినేటర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో మాత్రమే విధులు నిర్వర్తించడం వలన పని వృత్తిడి తగ్గి ఆరోగ్యశ్రీ వైద్య సేవలపై మరింత దృష్టి పెట్టే అవకాశం కలిగిందన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు తక్షణమే అందించేందుకు కృషి చేసి ప్రభుత్వం ఆశించే లక్ష్యాలను నేరవేర్చాలని సూచించారు.

కలెక్టర్ డిల్లీరావును కలిసి మొక్కను అందిస్తున్న సుమన్

బహిరంగ సభకు హాజరైన జనం; సభలో కత్తిపట్టిన నారా లోకేష్

# జన సంద్రంలో జగన్ కొట్టుకుపోవడం ఖాయం

**ప్రజాశక్తి-గన్నవరం :** జనసంద్రంలో జగన్ కొట్టుకుపోవడం ఖాయమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. గన్నవరంలో మంగళవారం రాత్రి జరిగిన యువగళం బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ తమ సభలకు వస్తున్న వేలాదిగా వస్తున్న జన సంద్రంలో జగన్ కొట్టుకుపోతారని అన్నారు. గన్నవరం నియోజకవర్గ ప్రజలకు ఒకటే మాట చెబుతున్నా...వంశీ కల్లబొల్లి మాటలు నమ్మొద్దన్నారు. వంశీ లాంటి వ్యక్తికి గన్నవరం సీటు ఇచ్చి తాము తప్పు చేశామన్నారు. మళ్లీ అలాంటి పని చేయబోమన్నారు. మహనీయులు పుచ్చలపల్లి సుందరయ్య, మంచి మనిషి దాసరి వెంకట బాలవర్ధన్

## యువగళం బహిరంగ సభలో లోకేష్

రావు వంటి నేతల అవసరం గన్నవరానికి ఎంతో ఉందన్నారు. 'మంచి వ్యక్తిని మీకు అప్పచెబుతున్నాం.. గెలిపించుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉంది" అని స్పష్టం చేశారు. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రకటించామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన ఎన్టీఆర్ జన్మించిన గడ్డ కష్ణా జిల్లా అన్నారు.

## ఉమ్మడి కృష్ణాజిల్లా అభివృద్ధిపై చర్చకు సిద్ధం

**ప్రజాశక్తి - కృష్ణప్రతినిధి :** తమ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి కష్ణాజిల్లాలో జరిగిన అభివద్ధిపై బహిరంగ చర్చకు రావాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వైసిపి నేతలకు సవాల్ విసిరారు. ఈ చర్చలో తాను ఒక్కడినే పాల్గొంటానని, జిల్లాకు చెందిన 15 మంది వైసిపి నేతలు పాల్గొన వచ్చని అన్నారు. గన్నవరంలో మంగళవారం జరిగిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ కష్ణాజిల్లాకు చంద్రబాబు 17 వేల మందికి ఉద్యోగాలు కల్పించే హెచ్‌సిఎల్‌ను తీసుకొస్తే జగన్ క్యాసినో, పేకాట క్లబ్బు తీసుకొచ్చారని

(మిగతా 6లో)

## వైసిపి అరాచక పాలన అంతానికే లోకేష్ యాత్ర : టిడిపి నేతలు

యువగళంలో లోకేష్ వేస్తున్న ప్రతి అడుగు రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన అంతానికేనని పలువురు టిడిపి నేతలు స్పష్టం చేశారు. గన్నవరంలో మాజీ ఎంపి కొనకళ్ల నారాయణ అధ్యకతన జరిగిన బహిరంగ సభకు వేలాదిగా పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. ముందుగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర...వైసిపి అరాచక పాలనకు అంతిమయాత్ర కాబోతోందని హెచ్చరించారు. మచిలీపట్నం మాజీ ఎంపి కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ గన్నవరంలో పార్టీకి వెన్నుపోటు పొడిచిన వంశీని ఓడించడమే లక్ష్యంగా పనిచేయాలని

(మిగతా 6లో)

# ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి : కలెక్టర్

**ప్రజాశక్తి - విజయవాడ :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వైద్యాధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. స్థానిక కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో మంగళవారం జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సేవల పనితీరుపై సంబంధిత వైద్యాధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నాడు -నేడు కార్యక్రమం ద్వారా కోట్లాధి రూపాయల నిధులతో ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. వైద్యాధికారులు, పారామెడికల్ సిబ్బందిని పెద్ద ఎత్తున నియామకాలతో పాటు డయాగ్నస్టిక్ సెంటర్లు వంటి వాటిని ఏర్పాటు చేసి గ్రామ స్థాయి నుండే వైద్య సేవలందించే ఫ్యామిలీ ఫిజిషయన్ విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. జిల్లాలో 27 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 6 సామాజిక ఆరోగ్య కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వైద్యాధికారులు పని చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సామాజిక ఆరోగ్య కేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు సిబ్బంది పనితీరును మెరుగుపరచుకోవాలన్నారు. గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సరైన మెడికల్ టీమ్ ఉండేది కాదని నేడు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంటున్నప్పటికి ఆశించిన స్థాయిలో వైద్య సేవలు అందించకపోవడం బాధకరమన్నారు.ఇప్పటికైనా వైద్యాధికారులు పనితీరును మెరుగుపరచుకోవాలన్నారు.ఈసమావేశంలో డియంఅండ్ హెచ్‌వో డా. యం సుహాసిని, డిసిహెచ్ఎస్ డా. స్వప్న, డిప్యూటి డియంహెచ్‌వో డా.ఇందుమతి, సామాజిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సిబ్బంది ఉన్నారు.

# లోకేష్ సభకు తరలిన టిడిపి శ్రేణులు

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** గన్నవరంలో జరిగే టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బహిరంగ సభకు టిడిపి మైనార్టీ నాయకులు ఎం.ఎస్. బేగ్ ఆధ్వర్యంలో మంగళవారం పశ్చిమ నియోజకవర్గం కార్యాలయం నుండి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

**ప్రజాశక్తి-రెడ్డిగూడెం:** గన్నవరంలో నిర్వహిస్తున్న యువగళం సభకు టిడిపి రెడ్డిగూడెం మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో 60 వాహనాల్లో పెద్ద ఎత్తున నాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు బొమ్మిన కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ జానాలపాటి వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే గన్నే ప్రసాద్ యూత్ ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి, పాలంకి సురేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

**ప్రజాశక్తి-నందిగామ:** నందిగామ పట్టణ టిడిపి కార్యాలయం నుండి టిడిపి శ్రేణులు, అభిమానులు భారీగా తరలివెళ్లారు. పట్టణ టిడిపి కార్యాలయం నుండి జిల్లా కార్యదర్శి యంద్రపల్లి శ్రీనివాసరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మండలం నుంచి బయలుదేరిన బస్సులను, ఆటోలను టిడిపి మండల అధ్యక్షులు వీరంకి వీరస్వామి ప్రారంభించారు.

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** యువగళం సభకు జగ్గయ్యపేట మండల టిడిపి అధ్యక్షులు కట్ల వెంకట నరసింహారావు ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్లారు. గౌరవరం గ్రామ సర్పంచ్ ముత్తవరపు వెంకటేష్ పావని, తక్కెళ్ళపాడు సర్పంచ్ శ్రీనివాసరావు, గంద్రాయి తదితరులు తరలివెళ్లారు.

రెడ్డిగూడెం నుంచి తరలివెళ్తున్న టిడిపి శ్రేణులు

# చిరంజీవి జన్మదిన వేడుకలు

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** ప్రముఖ సినీనటుడు మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఆయన వీరాభిమాని ఎన్ఆర్ఐ గొలగాని రవికృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కొణిదెల వెంకట్రావు పేరు మీద నిర్మిస్తున్న ఆసుపత్రికి తన వంతుగా మొదటి విడతగా గొలగాని రవికష్ణ రూ.2 లక్షల విరాళం చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్‌కి అందజేసారని అఖిలభారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణం స్వామి నాయుడు తెలియజేశారు.

**ప్రజాశక్తి- నందిగామ:** నందిగామ బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో న్యాయవాదులు చిరంజీవి జన్మదిన వేడుకలు మంగళవారం నిర్వహించారు. చిరంజీవి జన్మదిన కేక్ ను న్యాయవాదులు కట్ చేశారు. న్యాయవాదులు దాసరి వెంకటేశ్వర్లు, దాదా హుస్సేన్, అంజి పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు:** చిరంజీవి 68వ జన్మదిన వేడుకలను అభిమానులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం తిరువూరు బోసుబొమ్మ బస్టాప్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాణాసంచాకాల్చి సంబరాలు చేశారు. ఈకార్యక్రమం లో జయప్రకాశ్, లంకలపల్లి రమేష్, మారేపల్లి వంశీ, వాళ్ళ సురేష్, పసుపులేటి నరేష్ మిత్ర (పండు), లింగినే ని సుధాకర్, రామిశెట్టి సురేష్, బత్తుల వెంకటేశ్వరరావు, పసుపులేటి రవీంద్ర, కంచి శేఖర్, కటారి సురేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు మంగళవారం కంచికచర్ల లో ఘనంగా నిర్వహించారు. చిరంజీవి అభిమానులు, జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్ లో మంగళవారం రాత్రి చిరంజీవి జన్మదిన కేక్ ను జనసేన నాయకులు బొలియశెట్టి శ్రీకాంత్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమం లో దేవిరెడ్డి శ్రీనివాసరావు,తోట ఓంకార్, దేవిరెడ్డి అజయ్ బాబు,పుప్పాల వేణుగోపాల్, పెద్దినేడి హరిబాబు, కుసునూరు నరసింహ రావు, కోటారు దేవేంద్ర, వనపర్తి పద్మారావు, చిన్నం శెట్టి బాలాజీ, కనపర్తి సాయివెంకట సూర్యతేజ, గోపి, పసుపులేటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సర్వేపై సమీక్ష

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయములో జగ్గయ్యపేట నియోజక వర్గ పరిధిలో జరుగుతున్న హౌస్ టు హౌస్ సర్వే కు సంబంధించి వివిద రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజక వర్గ ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి అధ్యక్షతన మంగళవారం సమీక్షసమావేశము నిర్వహించారు. ఈ సమీక్షసమావేశము నందు సర్వే పురోగతి కొన్ని పోలింగ్ బూత్ లయందు సర్వే ప్రక్రియ నిధానముగా నిర్వహించబడుచున్నదని, కాబట్టి సర్వేని వేగవంతము చేయవలని సూచించారు. ఈ సమీక్షసమావేశమునకు 84-జగ్గయ్యపేట నియోజక వర్గమునకు నియమింపబడిన స్పెషల్ ఆఫీసర్, డిస్టిక్ మైనారిటీ వెల్ఫేర్ అధికారి శ్రీమతి షంషుద్దీన్ బేగమ్ ముఖ్యయ అతిథిగా హాజరయ్యారు. జనవరి 6, 12022 నుండి మార్చ్ 31, 2023 వరకు స్పెషల్ సమ్మరి రివిజన్ కార్యక్రమములో భాగముగా ఓటర్ల లిస్టులలోని ఓటర్లను తొలగించిన విధానంపై ప్రముఖ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సమావేశము నందు పై షెడ్యూల్ నందు తొలగింపులు చేపట్టిన విధానంపై రాజకీయ పార్టీల నాయకులు సంతప్తి వక్తం చేశారు. కేవలం చనిపోయిన ఓటర్ల పేర్లను మాత్రమే తొలగించినట్లుగా అందరూ గ్రహించియున్నారు. జగ్గయ్యపేట పట్టణ పరిధిలోని పోలింగ్ బూత్ 42 మరియు చిల్లకల్లు గ్రామ పరిధిలోని పోలింగ్ బూత్ 77 లయందు తొలగింపబడిన ఓటర్లను నిజనిర్ధారణా చేయవల్సినదిగా రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరిన మీదట స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి షంషుద్దీన్ బేగమ్ , డిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫేర్ అధికారి రెండు పోలింగ్ బూత్ ల పరిదిలోని చనిపోయిన ఓటర్ ఇంటికి వెళ్లి స్వయంగా పరిశీలించారు.

## చంద్ర కోటేశ్వరరావుకు నివాళి

**ప్రజాశక్తి-నందిగామ:** నందిగామ పట్టణంలోని 10 వ వార్డులో టిడిపి నాయకులు చంద్ర కోటేశ్వరరావు గుండెపోటుతో మృతి చెందారు. మంగళవారం ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు, టీడీపీ నాయకులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# మహిళా మార్ట్ సందర్శన

**ప్రజాశక్తి-కంచికచర్ల:** కంచికచర్ల గ్రామంలో చెవిటికల్లు రోడ్డు సెంటర్‌లోని చేయూత డ్వాక్రా మహిళా మార్టును జిల్లా జాయింట్ కలెక్టర్ పి సంపత్ కుమార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పిఎంఇజిఎం వారి సహకారంతో ఐదు లక్షల రూపాయలు విలువ కల్గిన ఎంబ్రాయిడరీ వర్క్ మిషన్‌ను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను ప్రభుత్వ ప్రోత్సాహంతో వివిధ రకాల చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా అభివద్ధి చెందాలన్నారు. అన్ని మండల కేంద్రాల్లో మహిళా మార్ట్‌లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం ఎప్పుడూ మహిళలకు ఉంటుందని ప్రతి ఒక్క మహిళ ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం చేయుతనిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, ఎంపిడిఓ బాలశంకర్, తాహసీల్దార్ శంకర్ బాబు, ఎపిఎం భాస్కరరావు, చేయుత మహిళా మార్ట్ అధ్యక్షురాలు ముత్యాల రోజరమణి, సెక్రెటరీ పుల్లమ్మ, కోశాధికారి పద్మావతి పాల్గొన్నారు.

మహిళా మార్టును పరిశీలిస్తున్న జెసి

పొట్టేళ్లు అందజేస్తున్న ఎంపిపి

## 15 మందికి పొట్టేళ్లు పంపిణీ

**ప్రజాశక్తి-వీరులపాడు:** మహిళా సాధికారతే లక్ష్యంగా పరిపాలన కొనసాగుతుందని ఎంపీపీ కోటేరు లక్ష్మి పేర్కొన్నారు. వీరులపాడు మండల పరిధిలోని జయంతి దొడ్డదేవరపాడు వీరులపాడు అల్లూరు గూడెం మాధవరం పొన్నవరం జుజ్జూరు తాటిగుమ్మి బొడవాడ గ్రామాల్లో డ్వాక్రా స్వయం సహాయక సంఘ సభ్యులకు జీవనోపాధి మెరుగుపరుచుకునేందుకు పొట్టేల పిల్లల యూనిట్లను మంగళవారం 15 మందికి మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం యెహెూషువ, గ్రామ సర్పంచ్ షోడగిరి రాజశ్రీ, బందెల రాణి, రమావత్ కోటి, పలక మోహన్ రెడ్డి, శీలం సంధ్య, తోట నారాయణరావు, మారపాక మహాలక్ష్మి ఎంపీటీసీ సభ్యులు ఇప్పల సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# రోడ్డు పనుల పరిశీలన

**ప్రజాశక్తి-కంచికచర్ల:** కంచికచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో వసంత కాలనీలో గల మసీదు రోడ్డు, స్థానిక సత్రం బడి వీధిలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డుకు గ్రామ పంచాయతీ నిధులతో మరమ్మతులు చేపట్టారు. సత్రం బడి రోడ్డులో ఇరుపక్కలా డ్రైన్ నుండి మురుగు నీరు రోడ్డు పై చేరిన దుర్వాసన వస్తుంది. ఆ ప్రాంత వాసులు విజ్ఞప్తి మేరకు ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, కార్యదర్శి మీర్జావలి మంగళవారం రోడ్డు పరిశీలించారు. మురుగు నీరు రోడ్డు పై రాకుండా పనులు చేపట్టారు. వసంత కాలనీలో మసీదు రోడ్డు అభివద్ధి పనులు చేపట్టారు.

## 26న న్యాయ సేవా శిబిరం

**ప్రజాశక్తి-నందిగామ:** ఈ నెల 26 వ తేదీన నందిగామ కమ్మ కళ్యాణ మండపం నందు నూతన తరహా న్యాయ సేవల శిబిరము జరుగు తుందని నందిగామ మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, నందిగామ 16వ అదనపు న్యాయస్థానం జిల్లా జడ్జి వి. శ్రీ నివాస రావు తెలిపారు. మంగళవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ న్యాయశాఖ, పరిపాలన శాఖ, పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరము జరుగు తుందని తెలిపారు. ఈ శిబిరము ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివిధ ప్రభుత్వ పథకాలపథకాలను వివిధ శాఖల ద్వారా అవగాహన కల్పించడం జరుగు తుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల స్కీములు ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ప్రజలు హాజరై శిబిరము జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వాగ్దేవిలో వృత్తి విద్యా కోర్సులు

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** 2013లో శివశ్రీ గంటల వెంకట రమణ గురువుచే ప్రారంభించబడిన వాగ్దేవి మహిళా జూనియర్ కళాశాల విజయవంతంగా పది సంవత్సరాలు పూర్తి చేసుకుంది. కళాశాలలో ఇంటర్ ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసి గ్రూపుల్లో స్టేట్ ర్యాంక్ మార్కులను టౌన్ ఫస్ట్ సాధిస్తూ ఎంతోమంది విద్యార్థులను సాఫ్ట్వేర్ ఇంజనీర్, డాక్టర్లు, బ్యాంక్ ఆఫీసర్లుగా తీర్చిదిద్దుతూ ఈ విద్యా సంవత్సరం నుండి వంద శాతం ఉపాధి అవకాశాలు గల వత్తి విద్య కోర్సులో ఏం ఎల్ టి, ఏం పి హెచ్ డబ్ల్యు, వెటర్నరీ, ఈ టి కోర్స్ లను ప్రారంభిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ బి సురేష్ వివరించారు. ఈ కోర్సుల్లో ప్రతి గ్రూపు 30 సీట్లు మాత్రమే ఉంటాయని, అడ్మిషన్లు చేరటానికి ఆగస్టు 31 ఆఖరు తేదీ ఆని వివరించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కళాశాల కరస్పాండెంట్ బి సరిత వివరించారు.

## నేడు మంచినీటి సరఫరా నిలుపుదల

**ప్రజాశక్తి-విజయవాడ:** సర్కిల్-3 పరిధిలోని ఏడవ డివిజన్ లబ్బీపేట రిజర్వాయర్‌లో పైపులైన్‌కు కొత్త వాల్వ్ వేస్తున్నందున బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మంచినీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఈమేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ...పైపులైన్ మరమ్మతు పనులు జరుగుతున్నందున 7వ డివిజన్‌లోని ఉడ్‌పేట, బాడవపేట, గిరిపురం, జక్కరియా వీధి, శివానందం వీధి, రెవెన్యూ కాలనీ, కృష్ణనగర్, పివిపి రోడ్డు, రాఘురామ్ వీది, 19వ డివిజన్‌లోని వెంకటేశ్వరటెంపుల్ వీధి, పైడియ్య వీధి, మసీదు వీధి తదితర ప్రాంతాల్లో నీటి సరఫరాను నిలిపి వేస్తున్నట్లు,ఈ ప్రాంతాల ప్రజలు సంబందిత అధికారులకు సహకరించాలని కోరారు.

## జగ్గయ్యపేటకు ఆప్కో విక్రయశాల

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** జగ్గయ్యపేటకు ఆప్కో విక్రయశాల మంజూరు అయినట్లు ఎన్టీఆర్ జిల్లా వైసిపి చేనేత విభాగం అధ్యక్షుడు పెంటి శ్రీనివాసరావు తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గస్థాయిలో చేనేత ఉత్పత్తులు, విక్రయశాల మంజూరుకు స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను సిఫార్సులు మేరకు ఆప్కో విక్రయశాల కేంద్రాన్ని మంజూరు చేసినట్లు, అందుకు అనుగుణంగా ప్రభుత్వ స్థలాలు, మున్సిపల్ స్థలాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. జగ్గయ్యపేట ప్రాంతానికి కేంద్రాన్ని మంజూరు సహకరించినందుకు ఎమ్మెల్యేకు పట్టణ పద్మశాలి సంఘ అధ్యక్షులు చంద్రమౌళి, పట్టణ వైయస్సార్ పార్టీ అధ్యక్షురాలు ముసిని రాజ్యం, జగ్గయ్యపేట మార్కెట్ యార్డు డైరెక్టర్ గోలి రామేశ్వరి, మాజీ సర్పంచ్ గుర్రం నరసింహారావు, గుడ్ల రామారావు, పద్మశాలి సంఘ పెద్దలు అభినందనలు తెలిపారు.

# అప్రకటిత విద్యుత్ కోతలతో ఇబ్బందులు

**ప్రజాశక్తి-కంచికచర్ల**

ఎమర్జెన్సీ లోడ్ రిలీఫ్ పేరుతో గత కొద్ది రోజులుగా రాత్రి సమయంలో గంటల తరబడి విద్యుత్ కోత విధిస్తుండటంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కంచికచర్ల మండలంలో సోమవారం తెల్లవారుజాము 4 గంటల నుండి 6 గంటల వరకు, ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు, 6.30 గంటల నుండి గంటల తరబడి విద్యుత్ కోత విధించడంతో గాడాంధకారం నెలకొంది. .. విద్యుత్ శాఖ అధికారులకు వినియోగదారులు ఫోన్ చేయగా స్థానికంగా ఏమి కోతివిధించలేదని, ఎమర్జెన్సీ లోడ్ రిలీఫ్ పేరుతో పైనే నిలిపివేశారని సమాధానం చెప్పారు. గంటల తరబడి విద్యుత్ కోత విధించడంతో ఇళ్ళల్లో పనులు కాక మహిళలు ఇబ్బందులు పడ్డారు. దోమల స్వైర విహారానికి ప్రజలు ఆరుబయట నిలబడలేని పరిస్థితి ఏర్పడింది. విద్యుత్ కోత వల్ల ఇళ్ళల్లో గాలి ఆడక, దోమల కాటుకు పిల్లలు, వద్ధులు ఇబ్బందులు పడ్డారు.వర్షాకాలంలో ఎమర్జెన్సీ లోడ్ రిలీఫ్ పేరుతో ఎలాంటి ముందస్తు సూచనలు లేకుండా గంటల తరబడి విద్యుత్ కోత విధించటంవల్ల ఆశాఖ అధికారుల పని తీరుపై ప్రజలు శాపనార్థాలు పెట్టారు. ఒక పక్క విద్యుత్ చార్జీలు ఎడా పెడా భారం వేస్తూ, మరో పక్క నాణ్యమైన విద్యుత్ ను అందించటంలో ప్రభుత్వం విఫలమైందని ప్రజలు విమర్శిస్తున్నారు బుధవారం రాత్రి నుండి విద్యుత్ శాఖ అధికారులకు సమ్మె కు దిగారు. ఈ క్రమంలో విద్యుత్ కోతలు వల్ల ప్రజలు భయాందోళనకు చెందుతున్నారు.



# ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు : కలెక్టర్

**ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని ఆక్వా సాగుతో ఎంజాయ్ చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిని గుర్తించాలని జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు మత్య శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్లో మత్స్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో ఆక్వా సాగు, నాన్ ఆక్వా సాగు వివరాలు నమోదుకు చేపట్టిన సమగ్ర సర్వే పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆక్వా, నాన్ ఆక్వా జోన్ లను గుర్తించుటకు చేపట్టిన సమగ్ర సర్వే పూరి కావచ్చిందని అన్నారు. ఈ సర్వేలో ఆక్వా సాగు చేస్తున్న భూముల వివరాలు నమోదు చేయడంతో పాటు, ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని ఆక్వా సాగుతో ఎంజాయ్ చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిని గుర్తించాలన్నారు. అట్టివారి నుండి రెవిన్యూ పరంగా వార్షిక లీజు వసూలు చేయడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.పట్టా భూముల్లో అనుమతులు లేకుండా ఆక్వా సాగు చేస్తున్న వారిని గుర్తించి, ఆయా ప్రాంతంలో అర్హత మేరకు అనుమతులు పొందేలా, ప్రభుత్వానికి ఫీజులు చెల్లించేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్ శ్రీనివాసరావు, మత్స్యశాఖ ఏడీలు వెంకటేశ్వర రెడ్డి, నాగబాబు, ఆర్ ప్రతిభ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

## బస్సు డ్రైవర్‌కు రెండేళ్ల జైలు

**ప్రజాశక్తి-గన్నవరం :** ఏలూరు ఆర్టీసీ డిపోకు చెందిన హైయర్ బస్సు లో డ్రైవర్ గా పనిచేస్తున్న నాగరాజు టికెట్లు కొట్టకుండా ప్రయాణికుల వద్ద డబ్బులు వసూలు చేసిన కేసులో నేరం రుజువు కావడంతో మంగళవారం గన్నవరం12 ఎం ఎం కోర్టు న్యాయమూర్తి ముద్దాయికి రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. అదేవిధంగా పదివేల రూపాయలు జరిమాన విధిం చారు. జరిమానా సొమ్ము కట్టని యెడల మరో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. 2019 జులై నెలలో ఈ కేసు నమోదు అవగా అప్పటినుండి ఇప్పటివరకు విచారణ జరిగింది. ఈ కేసులో గన్నవరం పోలీసులు సాక్షులను కోర్ట్ నందు ప్రవేశపెట్టగా,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రసన్న వాదనలు వినిపించారు.

## 'వ్యవసాయం.. సింహావలోకనం' పుస్తకావిష్కరణ

**ప్రజాశక్తి - మొవ్వ :** మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం మధ్యాహ్నం ఆ కళాశాల పూర్వ విద్యార్థి సి. సురేష్ బాబు రచించిన "వ్యవసాయం..సింహావ లోకనం"పుస్తకాన్ని ఆ కళాశాల ప్రధానాచార్యులు డి సుధాకర్ విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రచయిత సురేష్ బాబు లోని పట్టుదల, ఏకాగ్రత, ప్రతి భను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో అధ్యాపకులు హెచ్. మాధవి లత, కే. రంగనాయకులు, మహేష్, శ్రీనివాసరావు, గ్రంథాలయా ధికారి ఏవి సర్వా రెడ్డి పాల్గొన్నారు.

## పాఠశాల తనిఖీ

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని గుడ్లవల్లేరు ఎంఈఓ 2 జి గోపాలరావు అన్నారు. స్థానిక సంత రోడ్ లోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలను ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చదువు విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కష్టించి ఇంజనీర్లు, డాక్టర్లు, కలెక్టర్లు గా తయారయ్యే విధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సింగంశెట్టి ఆదినారాయణ, సిఆర్పి గుమ్మడి పోతయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు. అలాగే శ్రీ సాయి విద్యానికేతన్ విద్యార్థిని విద్యార్థులకు ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ బండారు శ్యాం కుమార్ వైద్య పరీక్షలు నిర్వహించి తగు సూచనలు అందించారు. విద్యార్థిని విద్యార్థులకు తూట్ బ్రష్ లు పంపిణీ చేశారు.

## అంబేడ్కర్ విగ్రహానికి స్థలం కేటాయించాలని వినతి

**ప్రజాశక్తి-గుడివాడ :** స్థానిక కోతి బొమ్మ సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం రైల్వే ఫ్లై ఓవర్ నిమిత్తం తొలగిస్తున్నారని, అదే విగ్రహాన్ని పట్టణంలో సముచిత స్థానంలో నెలకొల్పడానికి అనుమతి ఇప్పించాలని జై భీమ్ షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ సొసైటీ కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో మున్సిపల్ కమిషనర్ వి మురళీకష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు. పట్టణంలో దివంగత కైకాల సత్యనారాయణ విగ్రహ ఏర్పాటుకు అనుమతినివ్వాలంటూ కాపు నాయకులు మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందచేశారు. వీరి వెంట పలువురు కాపు నాయకులు పాల్గొన్నారు.

# జాబ్‌మేళాలో 15 మందికి ఉద్యోగాలు

**ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ (ఏ పి ఎస్ ఎస్ డి సి) అధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మంగళవారం ఉయ్యూరులోని ఏపి అండ్ ఎస్జి సిద్ధార్థ డిగ్రీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మినీ జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి యస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మినీ జాబ్ మేళాలో హెటురో లాబ్స్, ముత్తూత్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారన్నారు. మొత్తం 79 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా 15 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని, 23 మంది తదుపరి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి. శ్రీరామ్, సంస్థ జిల్లా నియామక కార్యనిర్వాహకులు తుర్లపాటి మధు, కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ఆఫీసర్ నాగ ప్రసాద్, స్కిల్ కాలేజ్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ సోమ శంకర్, కంపెనీల ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పలువురు వైసిపిలో చేరిక

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** చల్లపల్లి మండల పరిధిలోని పాత నడకుదురు పురిటిగడ్డ గ్రామాలకు చెందిన 35 కుటుంబాల వారు వైసిపి పార్టీ కండువా కప్పుకున్నారు. మంగళవారం అవనిగడ్డలోని పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు సమక్షంలో పార్టీలో చేరారు. పాత నడకుదురు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు సజ్జ బలరామయ్య జంపానంకమ్మ సమక్షంలో 10 కుటుంబాల వారు పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా పురిటిగడ్డ గ్రామానికి చెందిన 25 కుటుంబాల వారు ఆ గ్రామ వైసిపి నాయకులు పానమాల నాగేశ్వరరావు సింగోతు జనార్ధన్ సమక్షంలో మహిళలతో కలిసి పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే రమేష్ బాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అమలవుతున్న అనేక అభివద్ధి కార్యక్రమాలను సంక్షేమ కార్యక్రమాలను చూసిన వారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తమకు మేలు చేసేది అనే ఉద్దేశంతో పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొడాలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, జెడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ గో రుముచ్చు ఉమా, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంఎల్ఎ

## ఇస్మాపురంలో 'గడపగడపకూ మన ప్రభుత్వం'

**ప్రజాశక్తి-పమిడిముక్కల :** పమిడిముక్కల మండలం లోని ఇస్మాపురంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పామర్రు ఎంఎల్ఎ కైలే అనిల్‌కుమార్ మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా సంక్షేమ పథకాల కరపత్రాలు ప్రజలు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్యలక్ష్మి, గ్రామ సర్పంచ్ పేరంకి బలుసులమ్మ, మండల ఉపాధ్యక్షులు గంజాల సీతారామయ్య, కొడమంచిలి మహేష్, సచివాలయ కన్వీనర్ పర్స జగన్, కంబపు రాంబాబు, బంద్రపల్లి శ్యామ్ పాల్గొన్నారు.

## పూరిల్లు దగ్ధం

**ప్రజాశక్తి-గూడూరు :** గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో విద్యుత్ షాట్ సర్క్యూట్ వల్ల మేక ఆంజనేయులు, మేక సీతారావమ్మ,కోట సూరిబాబు, కోట సీతమ్మ నివసిస్తున్న నాలుగు పూరిల్లు అగ్నికి ఆహుతయ్యాయి. ఇంటిలోని వస్తువులు ,బట్టలు ,పనిముట్లతో సహా దగ్ధం అవ్వటం వల్ల కట్టుబట్టలతో మిగిలారు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో ఫైర్ సిబ్బంది వెంటనే స్పందించి అగ్నిప్రమాదాన్ని అదుపుచేశారు. సర్పంచ్ యక్కల మాధవి, నాగరాజు స్పందించి గాయపడ్డ మేక సీతారావమ్మ మరియు మహమ్మద్ మస్తాన్ ని ఆశ వర్కర్లు ,మహిళా పోలీసుల సహాయంతో మచిలీపట్నం ఆస్పత్రికి తరలించారు. ఆస్తి నష్టం ఎనిమిది లక్షలు దాకా ఉంటుందని బాధితులు తెలిపారు. గూడూరు మండల తహశీల్దార్ వి విజయ ప్రసాద్, వీఆర్వోలు ఘటన స్థలానికి సందర్శించి విషయాలు సేకరించి తక్షణమే కుటుంబానికి 25 కిలోల బియ్యం పంపిణీ చేశారు.

**నిత్యావసరాలు పంపిణీ :** పూరిల్లు విద్యుత్ షాట్ సర్క్యూట్ కారణంగా ఆహుతైన విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి జోగి రమేష్ స్పందించి ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు నాయకుల ద్వారా అందించారు. అలాగే గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు సంగా. మధుసూధనరావు బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి అన్ని విధాల తమ వంతు సహాయం చేస్తామని తెలియజేసారు. అలాగే కొన్ని నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. వీరితో పాటు స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ కారుమంచి. కామేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు పర్ణం మహా లక్ష్మయ్య నాయుడు (పెదబాబు), కె డి సి సి బ్యాంకు డైరెక్టర్ తలుపుల వెంకట కష్ణ రావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బస్‌పాసులు అందజేత

**ప్రజాశక్తి-ఉయ్యూరు :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించిన ఎందరో సమాజంలో ఉన్నత స్థాయికి చేరు కుని గౌరవ మర్యాదలు పొందుతూ ఆదర్శంగా నిలుస్తు న్నారని కరూర్ వైశ్యబ్యాంక్ మేనేజర్ బ్రిజేశ్కుమార్ అన్నారు. లయన్ క్లబ్ ఆధ్వర్యాన ఉయ్యూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠ శాలలో విద్యతో ఉజ్వల భవిష్యత్ అనే అంశముపై మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. చదువుపట్ల శ్రద్ధ, కషి, పట్టుదలతో ఇష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకో వచ్చున్నారు. లయ న్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యాభివద్ధికి చేస్తున్న సేవలను నూకల సాంబశివరావు వివరిం చి, విద్యార్థులు చిన్నతనంలో లక్ష్యాన్ని నిర్ధేశించుకుని కష్టపడి చదవి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఈసందర్భంగా సుధీర్‌ంబర్ డిపో సహకారంతో 150 మంది విద్యార్థులకు ఉచిత బస్ పాస్ లు అందజేశారు. డిపోమేనేజర్ కేఎస్ఆర్ కె ప్రసాద్, క్లబ్ సెక్రటరీ శ్రీనివాసరావు, కుటుంబరాజు, ప్రసాద్, వూరకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బస్‌పాస్‌లు అందజేస్తున్న లయన్స్ సభ్యులు

# ఓటర్ల జాబితా సక్రమంగా ఉండాలి

- మచిలీపట్నం ఆర్‌డిఒ ఐ. కిషోర్

**ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** ఓటర్ల జాబితా పునః పరిశీలన కార్యక్రమంలో ఎలక్షన్ కమిషన్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని బందర్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఐ. కిషోర్ స్పష్టం చేశారు.మంగళవారం ఆర్డిఓ కార్యాలయంలో ఓటర్ల జాబితా పున పరిశీలన కార్యక్రమంపై సూపర్ వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డి ఓ మాట్లాడుతూ ఎన్నికలు కమిషన్ నిబంధనలు ప్రకారం ఫారం ,6,7,8, పూర్తి చేయాలన్నారు. వీటికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు . ఓటు తొలగించాల్సి ఉంటే తప్పనిసరిగా ఫారం 7పూర్తి చేసి సంబంధిత ఓటర్ సంతకాన్ని తీసుకోవా లన్నారు. అలాగే చనిపోయిన ఓట్లు తొలగించడానికి చనిపోయిన వ్యక్తి యొక్క మరణ ధవీకరణ పత్రం తప్పని సరిగా తీసుకోవాలన్నారు.అలాగే రెండు చోట్ల ఓట్లు ఉంటే ఎక్కడ ఓటు కొనసాగించాలో ఓటర్ యొక్క అభిప్రాయం తీసుకోవాలన్నారు. ఈ ప్రక్రియలోరాజకీయ పార్టీలు పాల్గొంటున్నాయని, కాబట్టి ఎటువంటి లోపాలు లేకుండా ప్రక్రియ సజావుగా పూర్తయ్యాలా చూడాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమా వేశంలో తాసిల్దార్ శ్రీ విద్య, ఎన్నికల విధుల సూపర్వైజర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డిఒ కిషోర్

## బ్యాడ్మింటన్‌లో చరిష్మాకు ప్రథమ స్థానం

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** నగరంలోని శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థిని టి.సూర్య చరిష్మా సౌత్‌జోన్ బ్యాడ్మింటన్ టోర్నీలో ప్రథమ స్థానం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.పద్మజ తెలిపారు. ప్రతిభ కనపరచిన విద్యార్థినికి మంగళవారం కళాశాలలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మజ మాట్లాడుతూ ఈ నెల 11 నుండి 14వ తేదీ వరకు కోయంబత్తూరులో జరిగిన సౌత్‌జోన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో తమ కళాశాలలో సీనియర్ ఇంటర్ సిఇసి చదువుతున్న టి.సూర్య చరిష్మ మహిళా టీమ్‌లో ప్రథమ స్థానం సాధించి గౌహతిలో జరుగనున్న జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ టీమ్‌కు ఎంపికైందని తెలిపారు.

## ఉద్యోగ భద్రత కల్పించండి

### కంప్యూటర్ ఆపరేటర్ల విజ్ఞప్తి

**ప్రజాశక్తి-మైలవరం:** ఎన్నో సంవత్సరాలుగా గ్రామపంచాయతీలో కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం జిల్లా నాయకులు గరికిపాటి మహేష్, కోట ఆనందబాబు, కిన్నెర గోపాలకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. సిఎం జగన్ పాదయాత్ర సమయంలో ఉద్యోగ భద్రత, టైం స్కేల్, అర్హతను బట్టి క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## సమస్యలపై సిఆర్‌పిల వినతి

**ప్రజాశక్తి-నందిగామ:** ఏపీ క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. విద్యాశాఖ సమగ్ర శిక్ష సొసైటీలో పనిచేస్తున్న సిఆర్‌పిలు పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్సీని మంగళవారం కలిసి పలు అంశాలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఆర్‌పి సభ్యులు మాట్లాడుతూ విద్యాశాఖలో సమగ్ర శిక్ష ఉద్యోగులుగా పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రెగ్యులర్ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

ఎమ్మెల్సీకి వినతిపత్రం ఇస్తున్న సభ్యులు

## బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలపై ధర్నా

**ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎన్ఎఫ్ఐఆర్, ఎస్‌సిఆర్ ఎంప్లాయిస్ సంఘ్ జనరల్ సెక్రటరీ డాక్టర్ మర్రి రాఘవయ్య పిలుపు మేరకు గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్‌షాప్ మెయిన్ గేటు ఎదుట కార్మికులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ్ బ్రాంచి కార్యదర్శి గద్దా సురేష్ మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానం వల్ల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. 60 సంవత్సరాలు సర్వీసు చేసిన తరువాత వారి భవిష్యత్ అంధకారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ లేక వసతులు లేక వారి జీవితాలను కేంద్ర ప్రభుత్వం అగమ్యగోచరంగా మారుస్తుందని దుయ్యబట్టారు. రైల్వేలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి, కార్మికులపై పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. రైల్వేల ప్రైవేటీకరణను ఆపాలని, కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి అధ్యక్షుడు పామర్తి శివనాగేశ్వరరావు, వర్కింగ్ చైర్మన్ దాసరి డేవిడ్‌రాజు, కోశాధికారి వియల్ సాయి, జి.సుధాకర్, ఎన్.బోయాజ్, లాలియా నాయక్, ఎం.డి.రబ్బాని, యద్దయ్య, శంకర్ పాల్గొన్నారు.

## ఖరీఫ్‌లోగా నిరుద్యోగ యువతకు డ్రోన్ స్ప్రేయర్లు

### ఇఫ్కో స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి

మాట్లాడుతున్న ఇఫ్కో స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి

**ప్రజాశక్తి-విజయవాడఅర్బన్:** ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్ (ఇఫ్కో) ఆధ్వర్యంలో ఇఫ్కో నానో యూరియా, డిఎపి వినియోగం గురించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) అధ్యక్షులు, సిబ్బందికి అవగాహన కల్పించేందుకు సదస్సును విజయవాడ వెటర్నరీ కాలనీలోని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ అధికారుల సంఘం హాల్‌లో మంగళవారం నిర్వహించారు. సదస్సుకు కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన 110 మంది పీఏసీఎస్ అధ్యక్షులు, సిబ్బంది హాజరయ్యారు. ఇఫ్కో స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ టి.శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఇఫ్కో నానో యూరియా మరియు డిఎపి వినియోగం గురించి తెలియజేశారు. నానో డిఎపిని విత్తన శుద్ధి మరియు మూలాలను శుద్ధి చేయడానికి ఉపయోగించవచ్చన్నారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో పట్టభద్రులైన నిరుద్యోగ యువతకు ఇఫ్కో ద్వారా 10 డ్రోన్ స్ప్రేయర్లను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ డ్రోన్ స్ప్రేయర్ల పంపిణీ ఖరీఫ్ సీజన్ పూర్తయ్యేలోపు పూర్తవుతుందని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ (మార్క్‌ఫెడ్) కృష్ణా జిల్లా మేనేజర్ బండి మురళీ కిషోర్ మాట్లాడుతూ సాగు, సాంకేతికతలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఇఫ్కో రైతులకు మేలు చేసే నానో ఎరువులను ఉత్పత్తి చేస్తుందన్నారు. యూరియా కొరత సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ ఎన్‌టిఆర్ జిల్లా మేనేజర్ మల్లిక, ఇఫ్కో రాష్ట్ర ఎఎస్‌డి జి మానస, జిల్లా మేనేజర్ జి నంద్ కిషోర్‌రెడ్డి, ప్రతినిధి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకం : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** అణుశక్తి కంటే యువ శక్తి అత్యంత శక్తివంతమైనదని, దేశపురోగాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు తెలిపారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా స్థానిక ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ కళాశాలలో యూత్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మంగళవారం మేరీ మాటీ మేరా దేశ్ కార్యక్రమ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ ఆయన మాట్లాడుతూ మేరి మతి మేరా దేశ్ కార్యక్రమం ద్వారా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులను స్మరించుకోవడంతో పాటు స్వాతంత్ర్య సమర యోధులు వీర జవాన్లను సత్కారించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించడం జరిగిందన్నారు. యువతీ యువకుల ఆలోచన ధోరణిలో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరు నా భూమి నా దేశం రుణాన్ని తీర్చుకుంటామని ప్రతిజ్ఞ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ జి.సమరం, ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ కళాశాల ప్రిన్సిపల్ కె.భాగ్యలక్ష్మి, కళాశాల యూత్ రెడ్‌క్రాస్ ఇన్‌చార్జ్ బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## మిర్చి నర్సరీ యాజమాన్యాలకు అవగాహన

**ప్రజాశక్తి-వీరులపాడు:** ఉద్యాన, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో మిర్చి నర్సరీ యజమానులకు అవగాహన సదస్సును వీరులపాడు వ్యవసాయ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. మిరప పంటల యాజమాన్య పద్ధతుల గురించి, చట్టాల గురించి అవగాహన కల్పించారు. చట్టాలను ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన శిక్షలకు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారిణి నీలిమ, వ్యవసాయ శాఖ అధికారి జోగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## అశోక్ లేలాండ్ వాహనాల ర్యాలీ

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్**

అశోక్ లేలాండ్ మోటార్స్ 75 సంవత్సరాల వేడుకను పురస్కరించుకుని వాహనాలతో డ్రీమ్ డ్రైవ్ పేరుతో నిర్వహిస్తున్న ర్యాలీ మంగళవారం నగరానికి చేరుకుంది. నగరంలోని అశోక్ లేలాండ్ షోరూమ్ వద్ద వాహనాల ర్యాలీతో పాటు వాహనాల యొక్క విశిష్టత కంపెనీ వాహనాలను రూపొందించడంలో ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారని సంస్థ రీజనల్ ఇన్‌చార్జి కె.ఎస్.ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అశోక్ లేలాండ్‌కు చెందిన బడా దోస్త్, పార్టనర్ సూపర్ 914 వాహనాలు నగరానికి చేరుకున్నాయని ఈసందర్భంగా వాహనాలను డీలర్ షోరూమ్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. విజయవాడతో పాటు హైదరాబాద్ వివిధ ప్రాంతాలలో ఈడ్రీమ్ డ్రైవ్ నిర్వహించనున్నారని తెలిపారు. మొత్తం పది వాహనాలతో ప్రారంభమైన ఈ డ్రైవ్ ర్యాలీ దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ప్రయాణించనుందని తెలిపారు.

## వైద్య అవసరాలకు అనుగుణంగా రక్త నిల్వలు

### బ్లడ్ బ్యాంకును తనిఖీ చేసిన ఎడిఎంహెచ్ఒ

**ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ:** వైద్య అవసరాలకు అనుగుణంగా రక్త నిల్వలు అందుబాటులో ఉండాలని, రక్త నిల్వలు ఎంత ఉన్నవి బ్లడ్ బ్యాంకులలో డిస్‌ప్లే చేయాలని జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జూపూడి ఉషారాణి సూచించారు. స్థానిక సీతారాంపురంలోని రెయిన్‌బో బ్లడ్ బ్యాంకును మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె బ్లడ్ బ్యాంక్‌లో అందిస్తున్న సేవలు, రక్త నిల్వలు, రక్తదాతల వివరాలు పరిశీలించారు. రక్తదాన శిబిరాలలో సేకరించిన యూనిట్‌లలో 30 శాతం యూనిట్‌లకు ప్రభుత్వ బ్లడ్‌బ్యాంకులకు విధిగా అందజేయాలని సూచించారు. సీజనల్ వ్యాధులకు అవసరమైన ప్లేట్‌లెట్‌లను సిద్ధంగా ఉంచాలని, ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు మాత్రమే వాటిని ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ కిరణ్ పందిటి, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె లక్ష్మి, టెక్నికల్ ఆఫీసర్ యు.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఉషారాణి, కిరణ్

## రేపు జాబ్ మేళా

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్**

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో జాబ్‌మేళాలను నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ గురువారం ఉదయం తొమ్మిది గంటల నుండి నందిగామలోని కెవిఆర్ కళాశాలలో జరిగే జాబ్ మేళాను పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బిటెక్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ అర్హత కలిగిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. https://tinyurl.com/ntraug24 వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 8919951682, 9014943757, 9502757755 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## పాలవెల్లువను సద్వినియోగం చేసుకోవాలి : జెసి

**ప్రజాశక్తి-కంచికచర్ల:** మహిళా పాడి రైతుల ఆర్థికాభివృద్ధి కోసం అమలు చేస్తున్న జగనన్న పాలవెల్లువ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ పి సంపత్ కుమార్ అన్నారు. పాల వెల్లువ కార్యక్రమంలో భాగంగా కంచికచర్ల మండల పరిధిలోని కంచికచర్ల, పరిటాల, గని ఆత్కూరు, కీసర గ్రామాల్లో 24 మంది మహిళా పాడి రైతులకు మంగళవారం ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావుతో కలిసి గేదెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రైవేటు డైరీల దోపిడీ నుండి పాడి రైతులను కాపాడేందుకే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న పాల వెల్లువ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. పాడి రైతులకు మంచి ధర అందించడంతో పాటు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పాలు దిగుబడి పెంపొందించేందుకు నాణ్యమైన గేదెలను కంకిపాడు గ్రామం నుండి 24 లక్షల రూపాయలతో 24 మంది మహిళా పాడి రైతులకు రూపాయి వడ్డీతో 24 గేదెలు పంపిణీ చేశామన్నారు. గని ఆత్కూరు గ్రామంలో 14, కీసరలో 7, కంచికచర్లలో 1, పరిటాలలో 2 గేదెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శంకర్ బాబు, ఎంపిడిఓ కె.బాలశంకరరావు, ఏపియం భాస్కర్, గని ఆత్కూరు ఎంపిటిసి వెంపరాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు గేదెలను పంపిణీ చేస్తున్న జెసి

### జగనన్న పాల వెల్లువపై అవగాహన

**ప్రజాశక్తి-వత్సవాయి:** మండలంలోని భీమవరం పంచాయతీ కార్యాలయంలో మంగళవారం జగనన్న పాల వెల్లువ పథకంపై అవగాహన కల్పించారు. పథకంలో నమోదు కాబడిన మహిళా పాడి రైతులకు సరియైన గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం అమూల్ అనే సంస్థతో ఒప్పందం చేసుకుందన్నారు. ప్రభుత్వ పాల కేంద్రంలో పాలు పోస్తే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని, అలాగే అనేక పారితోషకాలు కూడా అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి భవాని ప్రసాదు, డాక్టర్ శ్రీనునాయక్, సర్పంచ్ భీమాల అరుణ, ఎపిఎం సుధారాణి పాల్గొన్నారు.

# పోలవరం కాల్వలపై మోటార్లు ఏర్పాటు చేయాలి

**ప్రజాశక్తి-గన్నవరం :** తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత గన్నవరం నియోజకవర్గ ప్రాంతంలో పోలవరం కాలువపై మోటార్లను ఏర్పాటు చేయించి సాగునీటి సమస్యను తీర్చాలని కోరుతూ టిడిపి గన్నవరం పట్టణ అధ్యక్షులు జాస్తి శ్రీధర్ రావు టిడిపి యువ నేత నారా లోకేష్ కు వినతి పత్రం అందజేశారు. గన్నవరం ప్రాంతంలో అంతా మెట్ట ప్రాంతంగా ఉందని, పోలవరం కాలవపై మోటార్లను ఏర్పాటు చేస్తే వాగుల ద్వారా చెరువులకు నీళ్ల మళ్లించేందుకు వీలుంటుందని తెలిపారు. టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా ఆ విధంగానే చేయడంతో రైతులు మూడు పంటలు పండించుకుని ఆనందంగా ఉన్నారని గుర్తు చేశారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటిని మళ్ళించేందుకు అవకాశం లేకుండా చేశారని దీంతో మెట్ట గ్రామ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గన్నవరం పట్టణంలో చెత్త డంపింగ్ యార్డ్ కోసం ఐదు ఎకరాల భూమిని కేటాయించాల్సిన అవసరం గురించి తెలిపారు. ప్రస్తుతం చెత్తను ఆగిరిపల్లి రోడ్డులో వేయడంతో జనాలు రోడ్డు మీద వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయనకు వివరించారు. గన్నవరంలో అంతర్గత డ్రైనేజీ ఏర్పాటు ఆవశ్యకతను లోకేష్‌కు తెలియజేశారు. నారా లోకేష్ స్పందిస్తూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పనులన్నీ పూర్తి చేయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గూడపాటి తులసి మోహన్, చిమట శ్రీనివాసరావు, వేణు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

## రంగన్నగూడెంలో ఫ్లెక్సీ కలకలం

**ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ (గన్నవరం) :** బాపులపాడు మండలం రంగన్న గూడెం గ్రామంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఫ్యూచర్ సీఎం జూనియర్ ఎన్టీఆర్ అని ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం మంగళవారం చర్చినీయాశమైంది. నారా లోకేష్ పాదయాత్ర 23న గన్నవరం , చిన్న ఆవుటపల్లి, ఆత్కూరు, పొట్టిపాడు, అంపాపురం, కోడూరుపాడు, వీరవల్లి, రంగన్నగూడెం, సింగన్నగూడెం మీదుగా మలవల్లి చేరుకోనుంది. లోకేష్ పాదయాత్ర సాగనుండగా రంగన్న గూడెం గ్రామంలోని జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు యువగళం వెళ్లే రూట్లోలో యువ గళం అయినా, నవగళమైన, జనగళ మైన, ఏ గళ మైనా తెలుగు నాట స్మరించే నామం నందమూరి తారక రామా రావు అని తమ అభిమానాన్ని చాటుకుంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. దీనిని టిడిపి నాయకులు, గ్రామస్తులు ఆసక్తిగా చూస్తున్నారు. కాబోయే సీఎం జూనియర్ ఎన్టీఆర్ అంటూ పెట్టిన క్యాప్షన్‌పై చర్చించు కుంటున్నారు.

## యువగళానికి తరలిన టిడిపి శ్రేణులు

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** మంగళవారం గన్నవరంలో నిర్వహించిన యువ గళం పాదయాత్ర బహిరంగ సభకు అవనిగడ్డ నుండి తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. అవనిగడ్డ నుండి పదుల సంఖ్యలో కార్లలో తరలి వెళ్తున్న పార్టీ శ్రేణులకు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకట్ రామ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బండే నాగ వెంకట కనకదుర్గ, పార్టీ నాయకులు బండే రాఘవ, ఘంటసాల రాజమోహన్రావు, బచ్చు రఘునాథ్, మాచవరపు ఆదినారాయణ, బర్మా శ్రీనివాసరావు, ఎలవర్తి చిన్న,తదితరులు పాల్గొని పార్టీ కార్యకర్తలతో కలిసి తరలి వెళ్లారు. **ప్రజాశక్తి-గుడివాడ :** గన్నవరంలో జరుగు లోకేష్ మహాసభకు గుడివాడ నియోజకవర్గం నుండి తెలుగు తమ్ముళ్ళు భారీగా తరలివెళ్ళారు. మంగళవారం స్థానిక టిడిపి నియోజకవర్గ కార్యాలయం వద్ద వాహనాల ర్యాలీని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ రావి వెంకటేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. నందివాడ మండలం జొన్నపాడు వద్ద వాహనాల ర్యాలీని వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత, టిడిపి నాయకులు వెనిగండ్ల రాము జెండా ఊపి ప్రారంభించారు. **ప్రజాశక్తి పెదపారుపూడి :** పెదపారుపూడి మండల టిడిపి అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబుల ఆధ్వర్యంలో చలో గన్నవరం పిలుపుమేరకు మండలంలోని వెంట్రప్రగడ పార్టీ కార్యాలయం నుండి వేల సంఖ్యలో మంగళవారం తరలి వెళ్లారు. మండల తెలుగు యువత అధ్యక్షుడు కూచిపూడి నాగా ఆదిత్య, పార్లమెంట్ నియోజకవర్గ నాయకుడు కలపాల కిషోర్, గుండపనేని శ్రీనివాసరావు, నత్త వాణి, దూళ్ల జమ్మి బాబు, జూపల్లి రాజేష్, ఉజ్జినేని అనిల్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** గుడివాడ టిడిపి పార్టీ నాయకులు వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు మండలం నుండి గన్నవరం లో జరుగు బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. గుడ్లవల్లేరు ప్రధాన సెంటర్ నుండి ఆటోలలో, మోటర్ బైక్ లపై గుడివాడ మీదుగా గన్నవరం సభ ప్రాంగణానికి చేరుకున్నారు.

గుడివాడలో...

పెదపారుపూడిలో...

## 'కీర్తి' అవార్డుకు బాలకృష్ణ ఎంపిక

**ప్రజాశక్తి - మొవ్వ :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు ప్రతి ఏడాది అందిస్తున్న' కీర్తి' పురస్కారాలు లో భాగంగా కూచిపూడి నాట్యం విభాగంలో ఈఏడాది నాట్య గురువు డాక్టర్ చింతా రవి బాలకష్ణ కైవశం చేసుకున్నారు. ఈ విషయాన్ని శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్యకళాపీఠం ప్రధాన ఆచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి మంగళవారం విలేకరులకు తెలిపారు. తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య తంగెడ కిషన్ రావు అధ్యక్షతన ఏర్పాటైన సంఘం రెండు తెలుగు రాష్ట్రాల్లోని 45 మంది ప్రముఖులను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు చెప్పారు. కూచిపూడి నాట్యానికి నాట్య కళా పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతా రవి బాలకష్ణకు ఈ పురస్కారం అందజేయనున్నారని ఆయన వివరించారు. ఈఅవార్డును త్వరలోనే హైదరాబాదులోని నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ లో విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని ఎన్టీఆర్ కళామందిర్లో ప్రధానంచేయనున్నారని,ఈ అవార్డు కిందరూ.5,116 నగదు అందజేస్తామని విశ్వవిద్యాలయం రిజిస్టర్ ఆచార్య బట్టు రమేష్ ప్రకటించారని రామలింగ శాస్త్రి విలేకరులకు తెలిపారు. ఈ అవార్డు ప్రకటించినందులకు పర్యవేక్షకులు పి.సారథి ఆద్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది, అభినందనలు తెలియచేశారు.

## 29న అరుణాచలంకు ప్రత్యేక బస్సు

**ప్రజాశక్తి-గుడివాడ :** అరుణాచలం వెళ్ళే యాత్రికుల సౌకర్యార్థం ఈ నెల 29వ తేదీన గుడివాడ నుండి సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరుతుందని ఆర్‌టిసి డిపో మేనేజర్ డి.రాజేష్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు బస్సు కాళహస్తీ, కాణిపాకం, శ్రీపురం దేవాలయాలు గుండా అరుణాచలంకు చేరుతుందన్నారు. 31వ తేదీన గిరి ప్రదక్షిణల అనంతరం బయలుదేరి సెప్టెంబర్ 1వ తేదీకి తిరిగి గుడివాడ చేరుతుం దన్నారు. ఈ సదావకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని ఆర్‌టిసి డిపో మేనేజర్ రాజేష్ కోరారు.

## నారా లోకేష్ బహిరంగ సభ దృశ్యమాలిక

కొనకళ్ల నారాయణ

బుద్దా వెంకన్న

గద్దె అనురాధ

శ్రీరాం రాజగోపాల్

నెట్టెం రఘురాం

తంగిరాల సౌమ్య

బొండా ఉమా

యార్లగడ్డ వెంకట్రావు

కొల్లు రవీంద్ర

## బహిరంగ సభ సైడ్ లైట్స్

- మధ్యాహ్నం నాలుగు గంటలకు ప్రారంభం కావాల్సిన నారా లోకేష్ సభ మూడు గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది.
- కృష్ణాజిల్లాలోని వైసీపీ చెందిన ఎమ్మెల్యే కొడాలి నాని, ఎమ్మెల్యే వంశీ పై టిడిపి నేతలు నిప్పులు చెరిగారు.
- గుడివాడ అంటే ఎన్టీఆర్ ది అని ఆయన పేరుకే మాయని మచ్చ ఇచ్చేలా కొడాలి నాని ప్రవర్తన ఉందని అంటూ యార్లగడ్డ వెంకట్రావు విమర్శించారు.
- నారా లోకేష్ జెండాలతో పాటు టిడిపి జెండాలతో పసుపు మయంగా మారింది.
- నారా లోకేష్ వేదిక పైకి రాగానే పెద్ద ఎత్తున టపాసులు కాల్చారు.
- జాతీయ రహదారిపై గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించిపోయింది.
- మందుబాబులు వీరంగం వేయడంతో వారిని సర్దుబాటు చేయడానికి డీసిపి జయ సూర్యతో పాటు ట్రాఫిక్ పోలీస్ అధికారులు నానా తంటాలు పడాల్సి వచ్చింది.
- గన్నవరం టిడిపి నాయకుల్లో జోష్ కనిపించింది.
- వెంకటేశ్వర స్వామి మాదిరిగా యార్లగడ్డ వెంకట్రావు గన్నవరానికి దొరికాడు అంటూ పలువురు వేదిక మీద చెప్పడం విశేషం.
- ఎమ్మెల్యే వంశీని టార్గెట్ చేయడం కోసమే ఈ సభను పెట్టారా అని పలువురు కార్యకర్తలు వ్యాఖ్యానించడం కనిపించింది.
- ఈ సభలో ప్రతి ఒక్క నాయకుడు నారా లోకేష్ ను పొగడ్తలతో ముంచె త్తారు.

## 29 వరకు పుస్తక ప్రదర్శన కొనసాగింపు

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** 76వ స్వతంత్ర సంబరాలను పురస్కరించుకొని విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యాన ఈనెల 14న ప్రారంభమైన పుస్తక ప్రదర్శన విజయవంతంగా సాగుతోందని సొసైటీ గౌరవాధ్యక్షులు బి.బాబీ తెలిపారు. తమ సొసైటీ భవనంలోని గ్రంథాలయ ప్రాంగణం (సివిఆర్‌జిఎంహెచ్ కాంపౌడ్)లో పుస్తక ప్రదర్శన జరుగుతోందని తెలిపారు. పుస్తక ప్రియుల కోరిక మేరకు ఈ ప్రదర్శనను ఈనెల 29వ తేదీ వరకు పొడిగించామని తెలిపారు. ఎన్నో విషయాలపై వేలాది గ్రంథాలు ఇంగ్లీష్, తెలుగు భాషల్లో లభిస్తున్నాయని, 10 శాతం తగ్గింపు ఉంటుందని తెలిపారు. పాఠకులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

## గ్రంథాలయంలో చదివి ఉద్యోగం పొందిన విద్యార్థికి సన్మానం

**ప్రజాశక్తి - విజయవాడ :** గ్రంధాలయంలో చదువుకుని ఉద్యోగం సాధించిన విద్యార్థికి మంగళవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. గవర్నరుపేటలోని ఠాగూర్ స్మారక గ్రంధాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉమ్మడి కష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ జమల పూర్ణమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇటీవల నిర్వహించిన హైకోర్టు ఉద్యోగ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ప్రాసెస్ సర్వర్‌గా ఉద్యోగం పొందిన చిర్రా గణేష్‌కు ఆమె శాలువా కప్పి జ్ఞాపికతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె.రమాదేవి, సిబ్బంది కె.రాంబాబు పాల్గొన్నారు.

## బిజెపి వ్యతిరేక రాజకీయ లక్ష్యంతో ప్రజా రాజకీయ కూటమి ఏర్పాటు

### పోస్టర్ల ఆవిష్కరణలో చైర్మన్ నాగభూషణం

**ప్రజాశక్తి - విజయవాడ :** రాష్ట్రంలో బిజెపి వ్యతిరేక రాజకీయ లక్ష్యంతోనే ప్రజా రాజకీయ కూటమి ఏర్పాటైందని ఆ కూటమి నేతలు వెల్లడించారు. మంగళవారం స్థానిక గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో కూటమి లోగో, జెండా, సదస్సు కరపత్రాలు, పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా రాజకీయ కూటమి చైర్మన్ కాటం నాగభూషణం మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపిని వ్యతిరేకించే రాజకీయ శక్తులను ఏకం చేయటం కోసమే ఈ కూటమి ఏర్పాటైందన్నారు. వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలబడకపోవటంతో ఈ కూటమి ఆవశ్యకత పెరిగిందన్నారు. ఎంసిపిఐ యు ఆధ్వర్యాన మరో 16 సంస్థలను కలుపుకుని కూటమిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కన్వీనర్ ఎస్ఎం.సుభాన్ మాట్లాడుతూ సెప్టెంబర్ 3వ తేదీ ఉదయం 11 గంటలకు గాంధీనగర్‌లోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో రాష్ట్ర సదస్సు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో కో కన్వీనర్లు ఆకురాతి మురళి కష్ణా (ఎంఆర్‌పి), మేళం భాగ్యరావు (డిబిఎఫ్), ఫణీరాజ్ (ఆప్), మరీదు ప్రసాద్ బాబు (రెడ్‌ఫ్లాగ్), వ్యత్యూష సుబ్బారావు (స్టెప్), కైపు రామాంజనేయులు (ఎపిడియం), మేకా వెంకటేశ్వరరావు (ఆర్‌పిఐ), డానీ (ఎంటిఎఫ్) పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

### జనసంద్రంలో జగన్ కొట్టుకుపోవడం ఖాయం

మాట్లాడుతూ యువగళం పాదయాత్ర మొదలైన తర్వాత రాష్ట్రంలో పరిస్థితులు మారాయని తెలిపారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ కృష్ణాజిల్లా ఉన్నతమైన, నిస్వార్థమైన నాయకులకు పెట్టింది పేరని, అయితే నేడు కొన్ని అరాచకశక్తుల వల్ల జిల్లా ప్రతిష్ట మసకబారిందన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య వంటి నిస్వార్థ నాయకుడు అసెంబ్లీకి వెళ్లిన గన్నవరంలో నేడు ఎంఎల్‌ఎగా ఉన్న వంశీ జిల్లా పరువు తీస్తున్నారని అన్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కొడాలి, వంశీలకు రాజకీయ సమాధి తప్పదన్నారు. మాజీ ఎంఎల్‌సి బుద్ధా వెంకన్న మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కృష్ణా జిల్లాలో మొట్టమొదటిగా ఓడిపోయేది వంశీయేనని జోస్యం చెప్పారు. వంశీ చరిత్ర మొత్తం తన వద్ద ఉందని, దాని ద్వారా ఆయనను రాజకీయ సమాధి చేస్తామని అన్నారు. గన్నవరం ప్రజలు వంశీకి భయపడాల్సిన అవసరం లేదన్నారు. యార్లగడ్డ వెంకట్రావు రాకతో అతని పతనం ప్రారంభమైందన్నారు. జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ గన్నవరంలో పాలుపోసిన చేతిని కాటు వేసిన విష సర్పం వంశీ అని విమర్శించారు. వెంకటేశ్వరుడు మాదిరిగా యార్లగడ్డ గన్నవరం టిడిపిలోకి దూసుకు వచ్చారని, వచ్చే ఎన్నికల్లో మళ్లీ టిడిపి జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. మాజీ ఎంఎల్‌ఎలు శ్రీరాం తాతయ్య, తంగిరాల సౌమ్య, జలీల్ ఖాన్ తదితరులు సభలో మాట్లాడారు.

### ఉమ్మడి కృష్ణాజిల్లా అభివృద్ధిపై చర్చకు సిద్ధం

ఎద్దేవా చేశారు. మేధా టవర్స్‌లో ఐటి కంపెనీలతోపాటు జిల్లాకు అనేక ఐటి కంపెనీలు తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించామన్నారు. జగన్ ఆ కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేస్తున్నారని విమర్శించారు. మల్లవల్లిలో మోడల్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసి అశోక్ లేలాండ్, మోహన్ స్పిన్నింగ్ వంటి పరిశ్రమలతో దాదాపు 70 ప్లాస్టిక్ పరిశ్రమలు, 45 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, 694 చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమలకు భూములు కేటాయించామని చెప్పారు. ఇప్పుడు జగన్ ఆ కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేస్తున్నారని చెప్పారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు నిలిచిపోయాయన్నారు. బందరు పోర్టుకు భూసేకరణ చేసి పనులు ప్రారంభిస్తే జగన్ రివర్స్ టెండరింగ్ పేరుతో నాలుగేళ్లు డ్రామా ఆడారని విమర్శించారు. బస్టాండ్‌లా ఉన్న విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా మార్చమన్నారు. గన్నవరాన్ని అభివద్ధి చేసింది టిడిపినేనని అన్నారు. ఉమ్మడి కష్ణా జిల్లాలో టిడిపికి 16కి 16 సీట్లు ఇవ్వండి, గెలిచిన వెంటనే నిలిచిపోయిన ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని చెప్పారు. పెడన చేనేత కార్మికులని ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తామన్నారు.

---

**IN THE COURT OF THE 2ND ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA**
**I.A. No. 305/2023**
**in**
**O.S. No. 107/2019**

Between :
Surgani Vijay Kumar and 2 others
... Petitioners / Plaintiffs
And
Murari Venkateswara Rao and 10 others
... Respondents / Defendants

**To,**
**Respondent No.1 :-**
Murari Venkateswara Rao, S/o Venkata Krishnaiah, R/o D.No. 57-15-3, Chennu Nagabhushanam Street, Pantakaluva Road, Vijayawada

Please take notice that the above petition is posted to 8-9-2023 for your appearance and so that all of you are summoned to appear before the Hon□ble court on that day at 10-30 A.M. Else the suit will be decided in your absence.

//By the order of the Court//
court Adjournment Date : 08-09-2023
Vijayawada
Dt.21-8-2023

**P.N.Murthy,**
**B.Atchuteswar,**
**G.Gangadhar**
**Advocate for Plaintiffs.**

---

**ప్రకటన**
**మహారాజశ్రీ రెండవ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, విజయవాడ.**
**I.P. No. 11/2022**

Between :
Smt. Challapalli Nagalalitha
..... Petitioner / Debtor
And
Smt. Pilla Sandhya and 15 others
... Respondents / Creditor

**To,**
**R4 :**
Smt. Thota Krishnaveni, W/o Sadguna Rao, R/o Saibaba Colony, Madura Nagar, Vijayawada.
**R9 :** Smt. Nammi Padma, R/o Salmar Towers, Near Sai Baba Temple, Khotlu Busstand, Rajahmundry.
**R16 :** Smt. Beeram Satyavathi, W/o Saibaba, R/o 41-20/3-90, Vallurivari Street, Krishna Lanka, Vijayawada- 13.

పై నెంబరు పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టుద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు చేయవలసినదిగా ఆర్డరు వేస్తూ ది. 28-8-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ పైన తెలిపిన కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలను తెలుపుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 28-8-2023 **ఇట్లు**

**Pappu Prathap,**
**G.K.Jayakrishna**
**పిటీషనర్ తరపు అడ్వకేట్,**
**విజయవాడ.**
**ఫోన్: 9963234517**

---

**IN THE COURT OF THE XVI ADDL. DISTRICT JUDGE AT NANDIGAMA**
**E.P. NO. 128/2021**
**IN ARBITRATION CASE NO. 257f 2015**

Between
M/s Shriram City Union Finance Limited, Madhira Branch, Rep by its GPA Holder K.Srinivasulu ... Decree Holder
And
1) Bandaru Nageswarao, S/o Rama chandra Rao, Age.50 yrs, Occ. Sri.Venkateswara Medical & General Stores, T.B. Road, Nandigama, Krishna. R/o H.No.1-202, Main Road, Ambarupeta, Nandigama (V&M), Krishna Dist. Cell :9866525838
2) Divakar Sunkara, S/o Venkat Rao, Age. 54 yrs, Occ. Rupa Car Travels. Nandigama, R/o 15-241, Sunkara Vari street, Nandigama, Krishna Dist. Cell : 9848440050.
...Judgement Debtors

సమస్త జనులకు తెలియజేయునదిన ఏమనగా శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ మధిర 1 బ్రాంచి తనకు రావలసిన డబ్బులు రాబట్టుకొనుటకు ARB Case No.257/2015 ద్వారా 1) బండారు నాగేశ్వరరావు 2) దివాకర సుంకర పై డిక్రీ పొంది యున్నారు. సదరు అవార్డు డిక్రిని అనుసరించి ఈ ఇద్దరు చెల్లించవలసిన రూపాయలు అసలు, వడ్డీ మరియు ఖర్చులు చెల్లించని కారణంగా EP No.128/2021 ద్వారా మొత్తం డబ్బులు రాబట్టకొనుటకై 1) బండారు నాగేశ్వరరావు 2) దివాకర సుంకర గారి స్వాధీనానుభవ యాజమాన్య హక్కుభుక్తములలోని దిగువ షెడ్యూలు స్థిరాస్తిని కోర్టువారు అటావ్‌మెంట్ చేసియున్నారు. మరియు దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని అమ్మవలసినదిగా పై కోర్టువారిని కోరినందున సదరు కోర్టువారు ఆజ్ఞానుసారం తేది : 18-09-2023 ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ముందు కోర్టు వారి షరతులకు లోబడి బహిరంగ వేలం వేయడం జరుగుతుంది. కావున ఆసక్తి గలవారు పైన తెలిపిన కోర్టువారు నిర్వహించబడు వేలంలో పాల్గొని దిగువ షెడ్యూలు స్థిరాస్తిని కొనుగోలు చేయవచ్చు,ఈ రోజు వరకు అవార్డు / డిక్రీ బాపతు అసలు, వడ్డీ మరియు ఖర్చులు మొత్తం కలిపి శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు రావలసిన బకాయి రూ.

**SCHEDULE OF THE IMMOVABLE PROPERTY TO JDR N0.1**

RCC Building with **house** site to an extent of Ac. 0-09 cents, i.e. 435.6 Sq. yards in revenue Sy.No. 65/1A, situated at Ambarupeta Village, Nandigama Mandal of Krishna District, is bounded by : Bounded as under, East: Land of Kaleti Subba Rao, West: Land of Mannem Vijaya Kumar, North : Bazar South : Land of Ilapati Nagaiah.

**TVV Nagameswara Sarma, Advocate, Nandigama.**

---

**ప్రకటన**
**మహారాజశ్రీ 5వ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి వారి దివ్యసముఖమునకు**
**F.D.P. No. 5/2022**
**In**
**O.S. No. 429/2005**

Between :
Ghansyamdas Tapedia (Died) & 5 others
... Petitioners
And
Tulluri Surya Vara Prasad & 3 others
... Respondents

**Res-1)** Tulluri Surya Vara Prasad, S/o (late) Rajarao, Chairman of M/s Tulluri Chit Funds Pvt. Ltd., D.No. 31-4-10, Dr.Gadde Poorna Chandra Rao Street, Maruthi Nagar, Vijayawada- 520004.
**Res-3)** M/s Tulluri Chit Funds Pvt. Ltd., D.No. 31-4-10, Dr.Gadde Poorna Chandra Rao Street, Maruthi Nagar, Vijayawada- 520004.

పై నెంబరు గల పిటీషన్‌లో శ్రీ కోర్టువారు రెస్పాండెంట్స్ నెం.1 & 3 కు హాజరు నిమిత్తం ది. 11-9-2023న వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆ రోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరుగాని, మీ ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు ఏమైనా వున్నచో తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షమందు శ్రీ కోర్టువారు సదరు పిటీషన్ తీర్మానం చేయుదురని యిందుమూలంగా తెలియజేయడమైనది.

//బై ఆర్డర్//

**ఆర్.శ్రీనివాసరావు,**
**ఎ.దుర్గాప్రసాద్,**
**పి.చంద్రశేఖర్,**
**అడ్వకేట్స్,**
**డోర్ నెం. 9-76-36, ఎన్.వి.స్ట్రీట్,**
**కొత్తపేట, విజయవాడ-1.**
**సెల్ : 9397811733**

---

**IN THE COURT OF 1st Addl. SENIOR CIVIL JUDGE : VIJAYAWADA**
**E.P. NO. 34 OF 2022 IN**
**O.S. NO. 195 OF 2019**

Between
ఎర్రంశెట్టి మురళి ... డిక్రీ హోల్డర్
అండ్
కోమర్తి వెంకటరమణ, తండ్రి : జోగారావు, 57 సం॥లు, డోర్ నెం. 41-30/6-2, బాపనయ్యనగర్, రాణిగారితోట, కృష్ణలంక, విజయవాడ...
.. .. జడ్జిమెంట్ డెటార్స్

పై executing petition పిటీషన్ నందు జడ్జిమెంట్ డెటార్ అయిన కోమర్తి వెంకటరమణ గారి హాజరు నిమిత్తం కోర్టువారు ది. 8-9-2023కి వాయిదా ఇచ్చినారు. కావున జడ్జిమెంట్ డెటార్ అయిన కోమర్తి వెంకటరమణ గారు ది. 8-9-2023 తేదీ ఉదయం 10-00 గం.ల కల్లా సదరు కోర్టువారి ముందు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీ వాదనలను వినిపించగలరు. లేనిచో కోర్టువారు మీకు వ్యతిరేకంగా తీర్పు ఇవ్వగలరు.

కోర్టువారి అనుమతితో...
వాయిదాతేది: 8-9-2023
విజయవాడ
17-8-2023

**పి.వి.ఎస్.సత్యనారాయణ,**
**డిక్రీహోల్డరు తరపు న్యాయవాది,**
**రాజశ్రీ రెసిడెన్సీ, సింధుభవన్ రోడ్డు,**
**బృందావన్ కాలనీ, విజయవాడ-10.**

---

**IN THE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE : VIJAYAWADA**
**E.P. NO. 227 OF 2019 IN**
**O.S. NO. 380 OF 2009**

Between
శీలం అర్జునరావు ... డిక్రీ హోల్డర్
అండ్
1. కప్పగంతుల కామేశ్వరావు, తండ్రి : తెలియదు 54 సం॥లు, డోర్ నెం. 16-5-25, పూర్ణానందం పేట, విజయవాడ- 520 003.
2. కె.ఆర్.జి.దుర్గాప్రసాదరావు, తండ్రి : వెంకట సుబ్బారావు, 84 సం॥లు, ప్లాట్ నెం. 3 & 4, డోర్ నె. 30-265-22/ఎ, ఐశ్వర్యా నివాస్ అపార్ట్‌మెంట్, వెంకటేశ్వరనగర్, సాయిమధుపురం, డా॥ ఎ.ఎస్.రావు నగర్, ఇ.సి.ఐ.ఎల్,, హైదరాబాద్-62,
3. కె.రాధాకృష్ణమూర్తి (డైడ్).. .. జడ్జిమెంట్ డెటార్స్

పై executing petition పిటీషన్ నందు జడ్జిమెంట్ డెటార్స్ 1 మరియు 2 అయిన కప్పగంతుల కామేశ్వరరావు గారు మరియు కె.ఆర్.జి. దుర్గాప్రసాద రావు గారికి సంబంధిత పిటీషన్ షెడ్యూల్‌కు సేల్ నోటీసు కొరకు మరియు అందు మీ అభ్యంతరముల నిమిత్తం కోర్టువారు ది. 8-9-2023కి వాయిదా ఇచ్చినారు. కావున మీరు ది. 8-9-2023 తేదీ ఉదయం 10-00 గం.ల కల్లా సదరు కోర్టువారి ముందు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై సదరు సేల్ నోటీసులపై మీ వాదనలను వినిపించగలరు. లేనిచో కోర్టువారు మీకు వ్యతిరేకంగా తీర్పు ఇవ్వగలరు.

కోర్టువారి అనుమతితో...
వాయిదాతేది: 8-9-2023
విజయవాడ
17-8-2023

**పి.వి.ఎస్.సత్యనారాయణ,**
**డిక్రీహోల్డరు తరపు న్యాయవాది,**
**రాజశ్రీ రెసిడెన్సీ, సింధుభవన్ రోడ్డు,**
**బృందావన్ కాలనీ, విజయవాడ-10.**

---

**IN THE COURT OF THE HON□BLE II ADITIONAL SENIOR CIVIL JUDGE : VIJAYAWADA**
**I.P.NO. 95 OF 2023**

Between :
Ponamala Krishna ... Petitioner
And
Kanakamedala Krishna Prasad and 13 others ... Respondents
To,
1. Kanakamedala Krishna Prasad, S/o Seetharamaiah R/o Postal Colony, Road No.2, Vijayawada, NTR District.within the limits of JCJC Vijayawada (R-1)
2. Sri bathula Ravindra Reddy, father□s name not known at present, Hyderabad, Telangana State. City Civil Court limits (R-3)
3. Sri Tiyagura Venkata Reddy, father□s Name not known at present, R/o Telaprolu Village, Unguturu Mandal, Krishna District. within the limits of JCJC Gannavaram (R-4)
4. Sri Nandamuri Venugopala Rao, father□s Name not known at present, R/o Veeravalli Village, Bapulapadu Mandal, Krishna District, with in the limits of JCJC Nuzivedu (R-10)
5. Smt. Rajani, W/o Pothuraju, R/o Veeravalli Village, Bapulapadu Mandal, Krishna District, within the limits of JCJC Nuzivedu (R-11)
6.Sri Narasimha Rao, father□s Name not known at present, R/o Remalli Village, Bapulapadu Mandal, Krishna District, with in the limits of JCJC Nuzivedu (R-12)

Please take notice, that the petitioner herein filed the above insolvency petition No. 95/2023 for as insolvent him, against you and whereas the Hon□ble court order notice to you for you appearance in the above I.P. Petition and posted the above petition on 1-9-2023 therefore make it convenient and appear in the above petition in person or through your advocate on 1-9-2023 at 10-30 AM sharp failing which court instile exparty date of
Hearing 01-09-2023
Vijayawada
Dt.20-8-2023

**P.Madhusudhana Rao,**
**P. Rambabu,**
**Advocates,**
**Vijayawada.**
**Cell No. 9912527732**

---

**In the court of the IInd Addl. Senior Civil Judge at Vijayawada**
**I.A. 448/22**
**O.S. 156/2018**

Between :
Mujahid Syed .. Petitioner / Plaintiff
And
2) M/s TVS Credit Service Ltd., Vijayawad Rep. by its Manager, R/o Dr. No. 58-2-35, 1st Floor, NCK Plaza, Near NTR Circle, Patamata, Vijayawada.
3) Bhaskar Recovery Agent, Working in M/s TVS Credit Services Ltd., D.No. 58-2-35, 1st Floor, NCK Plaza, Near NTR Circle, Patamata, Vijayawada.
... Respondents 2&3 / Defendants 2&3

ఈ నెంబరు ఐ.ఎ. 448/22లో సదరు రెస్పాండెంట్స్ నెం. 2&3 కి కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు పంపించిన అందుకొనక పోవుటచే పై కోర్టువారు పేపరు పబ్లికేషన్ ఆర్డర్ పాస్ చేసియున్నారు. సదరు రెస్పాండెంట్స్ ది.8-9-2023 ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు వున్న తెలుపుకొన గలరు. లేనియెడల వారి పరోక్షమున ఐ.ఎ. 448/22 తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.
హియరింగ్ తేది: 8-9-2023

**డా॥ డి.వి.రమణారెడ్డి,**
**పి.శ్రీనివాసరావు,**
**అడ్వకేట్స్, విజయవాడ.**

---

**TO WHOMIT MAY CONCERN**

This is for the information of all concerned that ID Card bearing Serial No./ID Number.680101. I have been reported lost/misplaced/stolen to the company. You are warned against any transactions in cash/Cheque/DD against the above ID CARD.

Any person/entity paying any money against any of the aforesaid id card shall be doing so at his/her/its own risk and peril asthe payment so made shall not constitute valid discharge of obligations for payment of any dues of the Company.

All transactions conducted inspite of the notice will be at the sole risk as to consequence of persons involved in such transaction and the company will not be liable in any manner whatsoever

**SBI CARDS & PAYMENT SERVICES PVT LIMITED**

మాట్లాడుతున్న నాయకులు

## ఎంఎల్ఎపై అసత్య ఆరోపణలు తగదు : వైసిపి

**ప్రజాశక్తి-అవనిగడ్డ** : ఎమ్మెల్యే రమేష్‌బాబుపై దళిత వ్యతిరేక ముద్ర వేయటం టిడిపి వారి దివాలా కోరు రాజకీయానికి నిదర్శనమని జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుర్రం బసవయ్య విమర్శించారు. మంగళవారం అవనిగడ్డలో పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు నాలుగు రోజుల నుండి తమ ఎమ్మెల్యే రమేష్ బాబు పై టిడిపి నాయకులు కించపరిచే విధంగా మాట్లాడు తున్నారని, దళితులను చిన్నచూపు చూస్తున్నట్లు మాట్లాడుతున్నారని ఇది ఏమాత్రం సరైనది కాదని హితవు పలికారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలపై ప్రతి స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కషి చేయడంతో పాటు దళితవాడల్లో పల్లెనిద్ర చేస్తున్న ఎమ్మెల్యే పై ఇటువంటి అసత్య ప్రచారాలు అపనిందలు మానుకోవాలన్నారు. నియోజకవర్గ అభివద్ధికి అందులోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సామాజిక వర్గాల కోసం పరితపించే తమ నాయకుడి పట్ల తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. దళితులను అవమానించే కించపరిచే లక్షణాలన్నీ మీకే ఉన్నాయని దానిని గుర్తించాలని సూచించారు.తమ నాయకుడి అసత్య ఆరోపణలు మానుకోకుంటే ప్రజలే మరోసారి సరైన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతిదేవి, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ దాసి ఆది బాబు, అవనిగడ్డ మాజీ ఉపసర్పంచ్ గాజుల జై గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ వారికోత్సవం

**ప్రజాశక్తి-గుడివాడ** : మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భముగా మంగళవారం స్దానిక టీచర్స్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో మానవత గుడివాడ అధ్యక్షులు దండ మూడి జయలక్ష్మి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. రోడ్డు ప్రమాద సమయంలో సమయస్ఫూర్తిగా వ్యవహరించిన అక్షయకుమార్ ను సత్కరించి రూ.5000లు అందజేశారు. గుండె ఆపరేషన్ జరిగి మందులకు కొనుగోలుకు బత్తిన వెంకటేశ్వరరావుకు రూ.5000లు ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కష్ణ మానవతా చైర్మన్ పొట్లూరి వీర శేషగిరి రావు, గుడివాడ ప్రథమ అధ్యక్షులు గుత్తా రమేష్, ఉప్పలపాటి మారుతి ప్రసాద్, పిన్నమనేని వేణుగోపాలరావు, దోనేపూడి సరస్వతి, ఏ గోపిరెడ్డి, దండమూడి సీతారామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవి సేవా కార్యక్రమాలు ఆదర్శనీయం : వెనిగండ్ల

**ప్రజాశక్తి-గుడివాడ** : మెగాస్టార్ చిరంజీవి పై విమర్శలు చేసి, నేడు వారి తప్పులు తెలుసుకుని, తాను చిరంజీవిని విమర్శించలేదంటూ కాళ్లు పట్టుకునే స్థాయికి వచ్చారని వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత, టిడిపి నాయకులు వెనిగండ్ల రాము అన్నారు. మంగళవారం స్దానికంగా మెగా అభిమానులు ఆధ్వర్యంలో నిర్వహించిన చిరంజీవి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని అభిమానులతో కలిసి కేకలు కట్ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి చేసే సినిమాల వలన లక్షలాదిమంది ఉపాధి పొందుతున్నారని, ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎందరికో ఆదర్శనీయమన్నారు. చిరంజీవిపై విమర్శలు చేసిన వారు వారి తప్పును తెలుసుకొని క్షమాపణ చెప్పేలా అభిమానులు మెగాస్టార్ పవర్ ఏంటో విమర్శించిన వారికి తెలియజేశారన్నారు. చిరంజీవిపై వ్యాఖ్యలు చేయలేదంటూ కాళ్లు పట్టుకునే స్థాయికి వచ్చారని, ఇప్పటికైనా చిరంజీవి అంటే ఏమిటో విమర్శలు చేసిన వారు గ్రహించాలని వెనిగండ్ల రాము అన్నారు.

అలాగే స్దానిక ఆంజనేయపేటలోని జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల్లో భాగంగా ఆ పార్టీ ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొదమల గంగాధరరావు, మజ్జి శ్రీనివాసరావు, సాయన రాజేష్, వేమూరి త్రినాథ్, సుంకర వెంకట్, బుడమా రాజు, సాయన నాని, భాను, వెంకటరమణ, దుర్గ, శివ, రైతులు

గుడివాడలో కేక్ కట్‌చేస్తున్న వెనిగండ్ల రాము

పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** : చిరంజీవి జన్మదిన వేడుకలు స్థానిక బస్టాండ్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా స్థానిక నిమ్మల తోటలోని సీయోను వద్ధాశ్రమంలో వద్ధులకు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పెదకళ్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ అడపా నాగేశ్వరావు, చల్లపల్లి గ్రామ ప్రముఖులు బొందలపాటి ప్రసాద్, అడపా రవి,బొందలపాటి వీరబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : రక్తదానం ద్వారా మరొకరి ప్రాణాలు కాపాడడం మానవత్వానికి నిదర్శనమని శ్రీశ్రీనివా స విద్యాసంస్థల అధినేత పరుచూరి శ్రీనివాసరావు అన్నారు. సినీ హీరో చిరంజీవి 68వ పుట్టిన రోజు పురస్కరించుకుని తేజస్వర్ హెూటల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో మంగళ వారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్చేసి రక్తదాన శిబిరం ప్రారంభించారు. 40మంది అభిమానులు రక్తదానం చేయగా వెంకట్ సాయిదుర్గ వీలెక్ అధినేత జ్ఞాపికలు అందజేశారు. వంగవీటి శ్రీనివాసప్రసాద్, డాక్టర్ శ్రీకాంత్, త్రినాథ్, ఈడే అంజిబాబు, దాసు శ్రీనివాసరావు, తాడివాక మహాలక్ష్మి, తేజశ్వర్ హెూటల్ మేనేజ్మెంట్ అధినే త ప్రతాప్, శీలం రాజా పాల్గొని రక్తదాతలను అభినందించారు.

# ఘనంగా కడవకొల్లు జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న నాయకులు

**ప్రజాశక్తి-అవనిగడ్డ** : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కష్ణ ఎన్టీఆర్ గుంటూరు జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం గ్రామపంచాయతీ వారు ఏర్పాటుచేసిన 70 కేజీల కేకును ఎమ్మెల్యే, ఎంపీపీ, జడ్పిటిసి, సర్పంచ్ పార్టీ నాయకులతో కలసి కేక్ కట్ చేసి నరసింహారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గం నలుమూలల నుండి వచ్చిన ప్రజాప్రతి నిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు నరసింహారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, ఘంటసాల జడ్పిటిసి తుమ్మల మురళి, నాగాయలంక జడ్పిటిసి మోకా బుచ్చిబాబు, గ్రామ సర్పంచ్ గో రుముచ్చు ఉమా, ఇన్చార్జ్ ఎంపీడీవో పి శైలజ కుమారి, పార్టీ యువ నాయకులు సింహాద్రి వికాస్, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గుర్రం బసవయ్య, మాజీ సర్పంచులు నలుకుర్తి పథ్వి రాజు, సైకం బాబురావు పాల్గొన్నారు

**అన్నదానం** : నరసింహారావు జన్మదిన సందర్భంగా లంకమ్మ వారి గుడి మాజీ చైర్మన్ చింతలపూడి బాల భాస్కరరావు రాజుల పాటి తాండవ కష్ణ ఆర్థిక సౌజన్యంతో అనాథలు, వద్ధులు, వికలాంగులు, నిరుపేదలు, సాధువులకు అన్నదానం నిర్వహించారు. ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు చేతులు మీదుగా అన్నదానం నిర్వహించారు. షిరిడి సాయి అన్న ప్రసాదం సంస్థ ఆధ్వర్యంలో చిట్టా ప్రసాద్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కోర్టు భవనాల నిర్మాణానికి స్థలాలు గుర్తిస్తాం : కలెక్టర్

**ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా)** : వివిధ కోర్టులలో పెండింగ్ క్రిమినల్ కేసుల రివ్యూ సంబంధించి ఉమ్మడి కష్ణజిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం జిల్లా జడ్జి అరుణాసారిక మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు. కష్ణాజిల్లాలో ఉయ్యూరు, మొవ్వలలో న్యాయస్థానాలకు భవనాలు నిర్మించుటకు, న్యాయాధికారుల నివాసాలకు అవసరమైన స్థలం కేటాయించాలని కలెక్టర్ ను కోరగా, ఉయ్యూరు మొవ్వలలో కోర్టుల కోసం అనువైన స్థలాలు గుర్తించుటకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. కృష్ణ, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల, జిల్లా ఎస్పీలు సంబంధిత పోలీస్ అధికారులు తదితరులు వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.

# ద్వైవార్షిక మంజూరీల పంపిణీకి ఏర్పాట్లు చేయాలి :కలెక్టర్

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)** : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి ఈనెల 24వ తేదీన ద్వైవార్షిక మంజూరీల పంపిణీ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో సంక్షేమ పథకాల ద్వైవార్షిక మంజూరీల పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న చేదోడు, అమ్మ ఒడి,కాపు నేస్తం, వైఎస్ఆర్ చేయూత, నేతన్న నేస్తం, వాహన మిత్ర వంటి అనేక సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం గత జులై మాసంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించి ప్రభుత్వ పథకాలు పొందుట కోసం అవసరమైన వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు ఎలాంటి ఖర్చు లేకుండా ఉచితంగా లబ్ధిదారులకు అంద జేశామన్నారు. ఆ సమయంలో నిర్వహించిన సర్వేలో జిల్లాలో 15,519 మంది వివిధ రకాల పథకాల కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. అందులో నుంచి అర్హులైన వారిని ప్రభుత్వ పథకాల లబ్ధి కోసం ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈనెల 24వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి లాంఛనంగా వివిధ పథకాల ద్వైవార్షిక మంజూరీల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినూతన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందిస్తారన్నారు. బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు, డిఎల్‌డి ఓ. సుబ్బారావు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలు అందించాలి: సిజిఎం

**ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్** : అధికారులు శాఖాపరమైన రివ్యూలు నిర్వహించాలని, మంచి పనితీరు ప్రదర్శిస్తూ ఉద్యోగులు, సిబ్బంది విద్యుత్ శాఖ మెరుగైన సేవలు వినియోగదారుడికి అందించాలని చీఫ్ జనరల్ మేనేజర్ ఎలక్ట్రికల్ ఏపిసిపిడిసిఎల్ (సిజిఎం) డి సుబ్బారావు అన్నారు. స్థానిక ఈశ్వర్ రెసిడెన్సీలో మంగళవారం విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని స్థాయిలలో ఉన్న విద్యుత్ ఉద్యోగులు, సిబ్బందికి వత్తి నైపుణ్యం పెంపొందించడం కోసం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ తమ శక్తి మేరకు, తమకు తోచిన విధంగా ప్రతి విద్యుత్ వినియోగదారుడికి న్యాయన్ని, మెరుగైన సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఇ ఎం భాస్కరరావు, డిఇ, ఏఇలు, సిబ్బంది పాల్గొన్నారు.

నాగమణికి అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే కొడాలి నాని

## గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నాగమణి నియామకం

**ప్రజాశక్తి - గుడివాడ** : గుడివాడ మార్కెట్ యార్డ్ కమిటీ నూతన చైర్మన్‌గా మట్టా నాగమణిని నియమిస్తూ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంగళవారం ఉత్తర్వులిచ్చింది. నూతన కమిటీలో పలువురిని సభ్యులుగా నియమించిన సంబంధిత వర్గాలు, ఎమ్మెల్యే కొడాలి నాని గౌరవాధ్యక్షుడిగా, చింతల భాస్కరరావుని వైస్ ఛైర్మన్‌గా నియమించాయి. ఈ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీలో మెంబర్‌లుగా ఆకునూరి మేరీగ్రేసి, మసిముక్కు శివనాగరాజు, బండి రాంబాబు, షేక్ ఉస్మాన్, చేవూరి కమల, అవుటుపల్లి నాగలక్ష్మీ, ఈడే శివనాగలక్ష్మీ, మేరువ గోపి, అడపా జగదీష్, జిల్లా సుధారాణి, కటారి సురేష్‌బాబు, చందనపల్లి సుందరరావు, నందివాడ మండలం చినలింగాల పిఎసిఎస్ ప్రసిడెంట్, జిల్లా అగ్రిట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారు, గుడివాడ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, బొమ్ములూరు గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి నియమితులయ్యారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన కమిటీలో పదవులు పొందిన వైసీపీ నాయకులకు ఆ పార్టీ శ్రేణులు అభినందనలు తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్‌కు సత్కారం

**ప్రజాశక్తి-గుడివాడ** : ఉత్తమ సేవ పురస్కారం అవార్డు అందుకున్న గుడివాడ మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణను కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వేల్పుల నాగబాబు సత్కరించారు. మంగళవారం స్దానిక మున్సిపల్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ విఆర్ఓ జాలాది ప్రభాకర్, జిల్లా గౌడ్ సంఘ ప్రధాన కార్యదర్శి కట్ట కుమార్ స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాతృభాష జీవితంలో భాగం కావాలి

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** ప్రతి వ్యక్తి జీవితంలో మాతభాష భాగస్వామ్యమైనప్పుడే ఆ సమాజ భాషా సంస్కృతులు వర్ధిల్లుతాయని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. ఆంధ్ర మహాభారత సహస్రాబ్ధి మహోత్సవాన్ని పురస్కరించుకొని కాకరపర్తి భావనారాయణ కళాశాల ఆధ్వర్యంలో ద్విసహస్ర గళ పద్యార్చన కార్యక్రమాన్ని మంగళవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. రెండు వేల మంది విద్యార్థులు సామూహికంగా 108 పద్యాలను ఆలపించి నన్నయ్యకు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ తెలుగు భాషా వైభవం అపూర్వమైనదన్నారు. తెలుగు పద్యం ఆంధ్రుల సంపదని, దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మాతభాషను విస్మరిస్తే ఆ సమాజానికి మనుగడ కష్టమన్నారు. మాతభాషలో పట్టు సాధిస్తే అన్ని భాషల్లోనూ సాధికారతను సాధించే శక్తియుక్తులు అందుతాయన్నారు. తెలుగునాట తొలి తెలుగు గ్రంథమైన ఆంధ్ర మహాభారత గ్రంథాన్ని రచించిన ముగ్గురు కవుల్లో నన్నయ్య ఆదికవిగా ఉంటే మూడో కవి తిక్కన్నమాత్యుడు తమ నెల్లూరు జిల్లా వారన్నారు. అందువలన తనకు భాషాభిమానం ఎక్కువని చమత్కరించారు. ప్రముఖ ప్రవచనకర్త పద్మశ్రీ గరికపాటి నరసింహారావు మాట్లాడుతూ ఆదికవి నన్నయ్య కామధేనువు వంటి వారన్నారు. నన్నయ్య అందించిన కావ్యం అనేక గ్రంథాలకు స్ఫూర్తినిచ్చిందన్నారు. ఆంధ్ర మహాభారతంలోని అన్ని పద్యాలు నేటి తరానికి మార్గదర్శకం చేస్తున్నాయన్నారు. ఆయా పద్యాల నుంచి మంచిని గ్రహించి సన్మార్గంలో యువత ముందుకు సాగాలన్నారు. తొలుత సాహితీవేత్త వాడ్రేవు సుందరరావు నన్నయ్య ఏకపాత్రతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఏపీ పూర్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం, కష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జ్ఞానమణి, సబ్‌కలెక్టర్ అతిథిసింగ్, కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు తొమ్మండ్రు శేషయ్య, తూనికుంట్ల శ్రీనివాసు, కోశాధికారి అన్నం రామకష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, తెలుగు విభాగ అధ్యాపకులు డాక్టర్ కే రామకష్ణ, డాక్టర్ నాగరాజు, డాక్టర్ జేవీ చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్యనాయుడుకు చిత్రపటాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే

లోగోను ఆవిష్కరిస్తున్న ఐఎంఎ సభ్యులు

## నవంబర్‌లో జాతీయ వైద్యుల క్రీడలు

**ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ:** భారతీయ వైద్య సంఘం (ఐఎంఎ) ఆధ్వర్యంలో జాతీయస్థాయి వైద్యుల ఒలింపిక్ క్రీడలు నవంబర్ 22 నుండి 26 వరకు విజయవాడలో నిర్వహిస్తున్నట్లు ఐఎంఎ జాతీయ అధ్యక్షులు డాక్టర్ శరద్ కుమార్ అగర్వాల్ తెలిపారు. మంగళవారం నగరంలోని ఓ హోటల్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైద్యులు ఒత్తిడితో కూడిన జీవితం గడుపుతుంటారని, ఆ ఒత్తిడి నుండి బయటపడడానికి క్రీడలు ఉపకరిస్తాయనే భావనతో వైద్యులకు జాతీయస్థాయి క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ దేశం నలుమూలల నుండి దాదాపు రెండు వేల మంది పైగా వైద్యులు ఈ క్రీడల్లో పాల్గొనబోతున్నారని తెలిపారు. ఐఎంఏ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫణిధర్, కోశాధికారి డాక్టర్ రవీంద్రనాథ్, వైద్యుల క్రీడల నిర్వహణ కమిటీ చైర్మన్ డాక్టర్ పట్టాభి రామయ్య, నిర్వాహక కార్యదర్శి డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ 22 క్రీడలు 84 అంశాలలో పోటీలు నాగార్జున విశ్వవిద్యాలయం క్రీడా ప్రాంగణం, డాక్టర్స్ స్పోర్ట్స్ అకాడమీ మైదానం, విజయవాడలోని ఇతర క్రీడా ప్రాంగణాల్లో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా జాతీయ వైద్యుల క్రీడల లోగోను ఆవిష్కరించి క్రీడా పోటీల వివరాల బ్రోచర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీహరి రావు, ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ జెసి నాయుడు, ఐఎంఏ విజయవాడ శాఖ అధ్యక్షులు డాక్టర్ రెహమాన్, కార్యదర్శి డాక్టర్ దుర్గారాణి పాల్గొన్నారు.

## పుస్తకాలు, భోజన ప్లేట్లు పంపిణీ

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** స్థానిక కెఎల్‌రావు నగర్‌లోని పుచ్చలపల్లి లీల సుందరయ్య గవర్నమెంట్ స్కూల్లో కొరగంజి భ్రమరాంబ 53వ జయంతి, డాక్టర్ పిళ్ళా నరసింహ పాత్రుడు-వెంకటలక్ష్మి(మున్ని) వర్ధంతి సందర్భంగా మంగళవారం విద్యార్థులకు కొరగంజి భాస్కరరావు, పిళ్లా అమితవిక్రమ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, అంగన్వాడీ పిల్లలు

వంద మందికి ప్లేట్స్, నోటుబుక్స్, స్కేల్స్, పెన్సిల్స్, రబ్బర్లు, చాక్లేట్లు, డ్రై ఫ్రూట్స్, బాల్స్, అరటిపండ్లు పంపిణీ చేశారు. పిల్లలకు, స్కూల్ స్టాఫ్ కి, టీచర్స్ కి 120 మందికి భోజనం ఏర్పాటు చేసారు. అలాగే స్టాండ్‌తో బ్లాక్‌బోర్డును అందచేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ పిళ్లా పావని పల్లవి, కొరగంజి ప్రభాకర్‌రావు, పోతిన వరప్రకాష్, బంక హనుమంతరావు, ఈది ఎల్లారావు, దేరంగుల రమణారావు, కొరగంజి వెంకటరమణ, పెద్దపూడి వెంకట్రావు, బాయన అచ్చుత్, భోగవల్లి తులసిరావు, వడిపిన శివ, శీరం నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్‌ను అందుబాటులోకి తేవాలి : పోతిన

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** ఇంటింటికి రాబోయే జనసేన ప్రభుత్వం రెండో విడతలో భాగంగా 37వ రోజు మంగళవారం 49వ డివిజన్ అధ్యక్షులు అడ్డూరి తమ్మారావు ఆధ్వర్యంలో ఫ్రైజర్ పేట, చేబ్రోలు వారి వీధి వద్ద నుండి ప్రారంభించి కొండ ప్రాంతంలో జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకటమహేష్ పర్యటించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ 49వ డివిజన్లో 1968లో మరుపిళ్ల చిట్టి నిర్మించిన వాటర్ టాంక్ నేటికీ ప్రజల అవసరాలు తీరుస్తుందన్నారు. 2011లో నిర్మించిన వాటర్ ట్యాంక్‌శ్రీఖ నాసిరకంగా నిర్మించడం వల్లే ఇంతవరకూ వినియోగంలోకి తీసుకురాలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కత్తి రామయ్య, మోసయ్య, మల్లెపు విజయలక్ష్మి వేవిన నాగరాజు, తమ్మిన రఘు బాబు, సుకాశి భాను, పిళ్లా రవికుమార్, గరే మురళి, కొరగంజి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాష వైభవాన్ని చాటుదాం : కలెక్టర్

శోభాయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** ప్రపంచానికి తెలుగు భాషా వైభవాన్ని చాటి చెప్పాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలుగులో తొలి గ్రంథమైన ఆంధ్ర మహాభారత రచించి వెయ్యి సంవత్సరాల పూర్తయిన సందర్భంగా ప్రతులను పల్లకీలో ఉంచి ఊరేగించారు. వేలాది మంది విద్యార్థులు శోభాయాత్రగా బయలుదేరి తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం వద్ద ఉన్న తెలుగుతల్లి విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ తెలుగుతల్లికి నీరాజనాలు పలికి గ్రంథాలను ఆమె పాదాల వద్ద సమర్పించారు. శోభయాత్రను ప్రారంభించిన కలెక్టర్ మాట్లాడతూ తెలుగు భాషా వైభవాన్ని చాటుతూ అనేక గ్రంథాలు వచ్చినా ఆదికవి నన్నయ్య ప్రారంభించిన రచన ఆంధ్ర మహాభారతం ఎన్నో కోట్ల మందిని ప్రభావితం చేసిందన్నారు. అంతేకాకుండా తెలుగు మధుర్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగు భాష పటిష్టత, విస్తరణ కోసం తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తెలుగు భాషా చరిత్ర, విశిష్టతను తెలియజేసేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమం ఎంతో మందికి స్ఫూర్తినందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోయి సత్యబాబు, మరుపిళ్ల రాజేష్, మహాదేవు అప్పాజీరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు, కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు తొమ్మండ్రు శేషయ్య, తూనికుంట్ల శ్రీనివాసు, కోశాధికారి అన్నం రామకష్ణారావు, హిందూహైస్కూల్స్ కమిటీ అధ్యక్షులు చిట్టూరి ఆనందరామసుధీర్, కోశాధికారి గోళ్ల బాబావిజయకుమార్, పొట్టిశ్రీరాములు కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు చలువాది మల్లికార్జునరావు, పీ లక్ష్మణస్వామి, కోశాధికారి కే వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు, తెలుగు విభాగ ఆచార్యులు డాక్టర్ కే రామకష్ణ, డాక్టర్ నాగరాజు, డాక్టర్ జేవీ చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్‌సిల్లో మందులు అందుబాటులో ఉంచాలి

## ఎమ్మెల్యేకు జెవివి నేతల వినతి

**ప్రజాశక్తి-తిరువూరు**

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య, ఉప కేంద్రాల్లో కుక్క, పాము కాటుకు మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జెవివి నాయకులు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధిని కోరారు. మండలంలోని గానుగపాడులో నాడునేడు కింద జరుగుతున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణ పనులను రక్షణనిధి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జెవివి జిల్లా కార్యదర్శి ఎం.రాంప్రదీప్, మండల కార్యదర్శి డి.సుదర్శన్ ఎమ్మెల్యేని కలిసి వర్షాకాలంలో పాముల సంచారం ఎక్కువగా ఉండటంతో రైతులు, వ్యవసాయ కూలీలు తరచుగా పాము కాటు గురైయ్యే అవకాశం ఉంటుందని, గ్రామాల్లో కుక్కల సంచారం ఎక్కువగా ఉండటం వల్ల పిల్లలు, వృద్ధులు కుక్కకాటుకు గురవుతున్నారని తెలిపారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య, ఉప కేంద్రాల్లో కుక్క, పాము కాటు నివారణ మందులు అందుబాటులో ఉండేలా చూడాలని వారు ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు.

# చిన్నారికి దీవెన ఫౌండేషన్ ఆర్థిక సాయం

**ప్రజాశక్తి-వన్‌టౌన్**

ఊపిరితిత్తుల సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎనిమిది రోజుల మగ శిశువుకు దీవెన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించి వితరణ చాటుకున్నారు. చిన్నారి తల్లిదండ్రులు బేబీ, పవన్ కుమార్ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. బాబు ఆరోగ్య పరిస్థితి విషమించగా ఆంధ్ర హాస్పిటల్ ఐసీయూ వెంటిలేటర్ మీద చికిత్స పొందుతున్నాడు. సహాయం కొరకు చిన్నారి తల్లిదండ్రులు దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించారు. స్పందించిన ఫౌండేషన్ విజయవాడ పోలీసు వారి

సహకారంతో రూ.10 వేలు ఆర్థిక సహాయం గ్రూప్ సభ్యులు మహిళా కానిస్టేబుల్ రేష్మ కవిత మంగళవారం అందజేశారు.

43వ డివిజన్‌లో పాదయాత్ర నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

# నీటిమీటర్లతో భారాలు మోపితే ఉద్యమం

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్

**ప్రజాశక్తి-భవానీపురం:** ఇళ్లలోని మంచినీటి పైపులకు నీటి మీటర్లు పెట్టి ప్రజలపై భారాలు మోపితే ఉద్యమిస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో 43వ డివిజన్‌లోని ఊర్మిళానగర్‌లో నీటి మీటర్లు బిగించవద్దని కోరుతూ మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ ఇప్పటికే మధురానగర్‌లో నీటి మీటర్లు పెడితే సిపిఎం వ్యతిరేకించిందన్నారు. ఇప్పుడు ఊర్మిళానగర్, ఏకలవ్యనగర్‌లో కూడా నీటి మీటర్లు పెట్టడానికి పైపులైన్ నిర్మాణం చేశారన్నారు. రూ.3 వేల కోట్లతో అమృత్ పథకం పేరుతో తాగునీటి సౌకర్యం కల్పిస్తామని నీటి మీటర్ల ఏర్పాట్లుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు నీటి మీటర్లు పెట్టడాన్ని అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న వైసిపి నాయకులు వ్యతిరేకించిన విషయాన్ని గుర్తుచేసుకోవాలన్నారు. కృష్ణా నది పక్కనే ఉన్న ఊర్మిళానగర్ తదితర ప్రాంతాలలో నీటి మీటర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. 24 గంటలు నీరు ఎవరికి కావాలని, స్వచ్ఛమైన నీరు గంట పాటు ఇస్తే చాలన్నారు. ఎట్టి పరిస్థితిల్లో అమృత్ పథకం పేరుతో నీటి మీటర్లు పెట్టడానికి వీల్లేదన్నారు. సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నీటి మీటర్లతో ప్రజలపై భారాన్ని మోపుతుందన్నారు. ఇప్పటికైనా నగరంలో ఇళ్లకు నీటి మీటర్లు పెట్టాలనే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని, లేకుంటే ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.కొండారెడ్డి, కె.సూరిబాబు, ఎస్.సుబ్బారెడ్డి, సైదులు, ఆర్.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.